


# మనం



## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 6 - జూన్ - 2025 : పేజీలు 12


## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఘన స్వాగతం



జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఎస్పీ వి.రత్న

**గోరంట్ల జూన్ 5 మనం న్యూస్ :** కేంద్రఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ జిల్లాలో రెండు రోజులు పర్యటనల భాగంగా గురువారం సాయంత్రంసమయంలో బెంగళూరు విమానాశ్రయం నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి గోరంట్ల మండలం పాలసముద్రంలోని నాసిన్ అతిథి గృహమునకు కేంద్రమంత్రి చేరు కున్నారు. స్వాగతం పలికిన వారిలో

మిగతా 2లో

## మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి



**పుట్టపర్తి, జూన్ 5 మనం న్యూస్ :** మెగా డియస్సీ పరీక్షల నిర్వహణపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. జిల్లాలో మెగా డీఎస్సీ నిర్వహించు సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్‌బిజినెస్‌కేంద్రాన్ని సంద ర్శించారు. ముందస్తు ఏర్పాటలో భాగంగా జిల్లాలో మెగా డీఎస్సీ నిర్వహించు సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ బిజినెస్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

మిగతా 2లో

## వైసిపి బలోపేతానికి కృషి చేయండి

- పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం
- వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



మిగతా 2లో

# వేరుశెనగ విత్తన పంపిణీ ప్రారంభం

- ✦ వేరుశెనగ విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ✦ విత్తనాలను నాణ్యత చూసి తీసుకోవాలి
- ✦ జిల్లాకు ఎక్కువ వేరుశెనగ విత్తనం వచ్చేలా చర్యలు తీసుకోవాలి
- ✦ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత.
- ✦ పంపనూరులో రైతులకు వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



మిగతా 2లో

ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్న వేరుశెనగ విత్తనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కోరారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు రైతు సేవా కేంద్రం వద్ద గురువారం నిర్వహించిన వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని పంపనూరులో ఏర్పాటు చేసుకోవడం హర్షదాయకమన్నారు. జిల్లాకు ఈ సీజన్ కు సంబంధించి 50,592 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాన్ని కేటాయించడం జరిగిందన్నారు. గతేడాది 40 శాతం ఎక్కువగా వర్షం జిల్లాలో వచ్చిందని, సకాలంలో రాకపోయినా కురిసిన వర్షం వల్ల భూగర్భజలం పెరిగిందన్నారు. ఈ ఏడాది కూడా 40 శాతం ఎక్కువ వర్షం వస్తుందని శాస్త్రవేత్తలు చెప్పారని, సకాలంలో వర్షం రావాలని తాము కోరుకుంటున్నామన్నారు.

**అనంతపురం, జూన్ 05 మనం న్యూస్ ప్రతినిధి :** వ్యవసాయ శాఖ గురించి చాలా విలువైన సలహాలను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇస్తూ ఉంటారని, ఎమ్మెల్యే స్వతహాగా రైతు అని, పంటలు సాగు చేస్తూ ఉంటారన్నారు. వ్యవసాయంకు సంబంధించి ఆమె విలువైన సలహాలు, సూచనలు, మార్గదర్శనం ఇస్తూ ఉంటారని, వాటిని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ఇందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వేరుశెనగ లోడ్ గ్రామ స్థాయికి వచ్చినప్పుడు వ్యవసాయ అధికారులు తనిఖీ చేయాలన్నారు.జిల్లాలో 14 ప్రాసెసింగ్ కేంద్రాలు ఉండగా, వాటికి ప్రత్యేక అధికారులను నియమించాలన్నారు. విత్తన ప్రాసెసింగ్ నుర్యాండంగా ఎప్ప టికప్పుడు పరిశీలన చేయాలన్నారు. గ్రామ స్థాయిలో కూడా విత్తనాలను తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో విత్తన పంపిణీని అధికారులు పరిశీలించాలన్నారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలలో కూడా పరిశీలన చేయడం జరుగుతుందని, వ్యవసాయ అధికారులుపంటలసాగుచేసు కోవడంలోరైతులకుఅవసరమైన సల హాలు,సూచనలు అందజేయాలన్నారు. వేరుశనగ విత్తనం 30 కేజీల బ్యాగును 0–0.5 ఎకరాల వరకు ఒకటి, 0.5–1 ఎకరం వరకు రెండు, 1.01 నుంచి ఆపైన ఉన్న ఎకరాలకు సంబంధించి



## భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలి



ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**గార్లదిన్నె జూన్ 5 మనంన్యూస్ :** నార్పల మండలంలోని గూగూడు గ్రామంలో జరుగబోవు గూగూడు కుల్లాయి స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్ల పై ఆర్.డి.ఓ. కేశవనాయుడు, డి.యస్.పి. వెంకటేశ్వర్లు తోకలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. అలాగే బ్రహ్మోత్సవాలకు

మిగతా 2లో



## ప్రతి నీటి చుక్కను సద్వినియోగ పరుచుకోవాలి

**పుట్టపర్తి జూన్ 5 మనంన్యూస్ :** చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షిం చుకోవడంతోపాటు వర్షాలు సమృద్ధిగా పడేందుకు అవకాశం ఉందని అందుచేత చెట్లనువిరివిగాపెంచాలనిపుట్టపర్తినియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎద్దుల కొండ ప్రాంతంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జిల్లా కలెక్టర్ చేతన్ జిల్లా డివిజన్ అధికారులు సత్యసాయి బాబా సేవాదళ్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ ప్రాధాన్యత



మిగతా 2లో

# కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఘన స్వాగతం

జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఎస్పీ వి. రత్న పాల్గొన్నారు. శుక్రవారం రోజు కేంద్ర మంత్రి నాసిన్ కేంద్రంలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. కేంద్ర ఆర్థిక మంత్రితో పాటు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు పాల్గొంటారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎంపీ పార్థసారథి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొంటారు.



# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలి

సంబంధించిన ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో పాల్గొను భక్తులకు అవసరమైన తాగునీరు, మొబైల్ టాయిలెట్స్, విద్యుత్ వీధి దీపాలు, ఏర్పాట్లు తగ్గట్టుగా ఉండేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్రా రాష్ట్రం నుంచి గాక పక్క రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనున్న దృష్ట్యా బయలు ప్రదేశాలులోని పరిసర ప్రాంతాలును శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు శాంతి భద్రతల లో అసౌకర్యానికి గురి గాకుండా అధిక సంఖ్యలో పోలీసు సిబ్బంది ని కేటాయించాలని పేర్కొన్నారు.

# మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి

మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహణ 06/06/2025 నుండి 30/06/2025 వరకు ఉదయం 9.30 నుండి 12 వరకు మధ్యాహ్నం 2.30 నుండి 5.00 గంటల వరకు రెండు సెషన్స్ లో పరీక్షలు జరుగుతాయని పరీక్షల నిర్వహణ కొరకు పోలీసు, రెవెన్యూ ,విద్యుత్ శాఖ , వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ సమన్వయంతో సదరు పరీక్షలను విజయవంతంగా నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. మెడికల్ క్యాంపు అందుబాటులో ఉండాలని, నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండాలని, త్రాగునీరు, కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప తాసిల్దార్ బి కళ్యాణ్ చక్రవర్తి మండల విద్యాశాఖ అధికారి ఖాదరవలి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైసిపి బలోపేతానికి కృషి చేయండి

**అనంతపురం, జూన్ 5 మనం న్యూస్ ప్రతినిధి** : వైయస్సార్ సీపీలో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని,కనుక అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మారుతీ నాయుడు, నగర కార్యదర్శి రంగారెడ్డి, వాలంటీర్ విభాగం నగర కార్యదర్శి జగపతిబాబు,జిల్లా మైనార్టీ విభాగం కార్యదర్శి భుడెన్ లు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలన గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.పార్టీ బలోపేతంలో యువజన విభాగం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.

# మెగా డీఎస్సీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

– జిల్లా ఎస్పీ వి.రత్న – పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట భద్రత ,సిసి కెమరాలు ,డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ







**పుట్టపర్తి జూన్ 5 మనం న్యూస్ :** మెగా డీఎస్సీ పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభం కానుండడంతో పరీక్ష సెంటర్ వద్ద పటిష్టమైన పోలీసు భద్రతాపరమైన ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లాలో మెగా డీఎస్సీ పరీక్షలు రేపు శు క్రవారంనుండిఈనెల30వరకుఈ పరీక్ష నిర్వహిం ఓచ నున్నారు .ఇందుకోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలోని బీడిపల్లి వద్ద ఉన్న సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగునున్న మెగా డీఎస్సీ పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న , పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ మరియు రెవెన్యూ అధికారులతో కలిసి ఏర్పాట్లు సౌకర్యాలను పరిశీ లించారు .రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ మెగాడీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తున్నారని ఇందుకోసం తగిన ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ పరీక్ష ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12,గంట వరకు తిరిగి 2,30 నిమిషాల నుండి 5:30 వరకు ఉంటుందన్నారు. మెగా డీఎస్సీ పరీక్ష విధానం కంప్యూటర్ బేస్డ్ విధానంలో జరుగుతుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్దులుసమయంలోపే పరీక్ష కేంద్రంలోకి చేరు కోవాలన్నారు.ప్రతిఅభ్యర్థిహాల్టికెట్తో రావాల న్నారు.సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, మరియు ఇతర వస్తువులు పరీక్ష హాల్లోకి అనుమతిం చబోమన్నారు. డిఎఫ్ఎండి ద్వారా ప్రతి అభ్యర్థిని చెకింగ్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద సీసీ కెమరాలు మరియు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.పరీక్ష కేంద్రం చుట్టూ ఎలాంటి జిరాక్స్కంప్యూటరుకేంద్రా లను తెరవరాదన్నారు. 144సెక్షన్తోపాటు, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుం దన్నారు.పరీక్ష కేంద్రం సమీపంలోని 5, కిలోమీటర్ల చుట్టూ ఎలాంటి సమావేశాలు కానీ ఆందోళన కానీ చేయకూడదని, వాటికి నిషేధం అన్నారు.పరీక్ష కేంద్రం వద్ద ఏలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు..మెగా డిఎస్సీ పరీక్ష కేంద్రం వద్ద ఒక డిఎస్పి, 12, సిఐలు, ఎస్ఐలతో పాటు, 130 మంది పోలీస్ సిబ్బంది, స్పెషల్పార్టీ పోలీసులను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఆంక్షలు..సూపర్స్పెషాలిటీహాస్పిటల్ నుండి బీడి పల్లి ,బ్రాహ్మణపల్లి వైపు ఎటువంటి వాహనాలను అనుమతించబడవని, ప్రజలు కూడా పరీక్ష జరిగే సమయంలో అటువైపు వెళ్ళకూడదున్నారు.

కేవలం డీఎస్సీ పరీక్ష రాసే అభ్యర్థులను మాత్రమే అటువైపు అనుమతిస్తారని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలనిపోలీసులుపోలీసు వారు తెలియ జేశారు.బస్సుల్లో వచ్చే అభ్యర్థులకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద ఆటోలు సిద్ధంగా ఏర్పా టు చేయడం జరిగిందని ఆటోలలో సంస్కృతి కాలేజీ వద్దకు కూడా రావచ్చన్నారు. అభ్యర్థులు తమ సొంత వాహనాలలో వచ్చేవారు సంస్కృతి కాలేజ్ ఎదురుగా ఉన్న గంగమ్మ గుడి వద్ద పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అభ్యర్థులు అక్కడ తమ వాహనాలను నిలుపుకోవాలని సూచించారు.ఈ మెగా డీఎస్సీ పరీక్షలు ఎంతో పగడ్బందీగానిర్వహించడంజరుగుతుందని, పరీ క్షలు జరుగు సమయంలో ఎవరైనా అనవసరంగా వదంతులు సృష్టిస్తే పోలీస్ శాఖపరంగా చర్యలు తప్పవని ,అలాంటి వాటిని సోషల్ మీడియాలో ఎవరైనా పోస్ట్ చేసిన అందుకు గ్రూప్ అడ్మిన్ లే బాధ్యులవుతారని పోలీసు వారు హెచ్చరించారు.

# వేరుశెనగ విత్తన పంపిణీ ప్రారంభం

మూడు బ్యాగుల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం జిల్లాలో రాబోయే ఖరీఫ్–2025 సీజన్లో 40 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. విస్తీర్ణం ఆధారంగా గరిష్టంగా మూడు సంచులను పంపిణీ చేయాలని ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. 30 కేజీల ఒక బ్యాగ్ పూర్తి ధర 2,790 రూపాయలు కాగా, అందులో 1,116 రూపాయల సబ్సిడీ పోను రైతు 1,674 రూపాయల చెల్లించాల్సి ఉంటుందన్నారు. 30 కేజీల 2 బ్యాగ్ ల పూర్తి ధర 5,580 రూపాయలు కాగా, అందులో 2,232 రూపాయల సబ్సిడీ పోను రైతు 3,348 రూపాయల చెల్లించాల్సి ఉంటుందన్నారు.అలాగే 30 కేజీల 3 బ్యాగ్ ల పూర్తి ధర 8,370 రూపాయలు కాగా, అందులో 3,348 రూపాయల సబ్సిడీ పోను రైతు 5,022 రూపాయల చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఖరీఫ్ లో వర్షం వస్తే పంటలు వేయాలని రైతన్నలు వేయికన్నులతో ఎదురుచూస్తున్నారని, వేరుశనగ విత్తనాలను రైతులు బాగున్నాయా లేదా అని నాణ్యత చూసి తీసుకోవాలన్నారు. నాణ్యత బాగుంటే తీసుకోవాలని లేకపోతే వెనక్కి ఇవ్వాలన్నారు. జిల్లాకు 50,592 క్వింటాళ్ల వేరుశెనగ విత్తనాన్ని కేటాయించడం జరగగా, విత్తన కేటాయింపు తక్కువగా వచ్చిందన్నారు. ఇంకా విత్తనం కూడా అవసరం అవుతుందని, రైతులు కూడా విత్తనాలు అడుగుతున్నారన్నారు. ఎక్కువ విత్తనం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతేడాది కూడా జిల్లాకు విత్తనం తక్కువగా వచ్చిందని, ఇంకా ఎక్కువ విత్తనం కావాలని సంబంధిత మంత్రిని కూడా అడగడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లి అవసరమైన ఎక్కువ విత్తనం వచ్చేలా చూడాలని కోరారు. లోటు లేకుండా రైతులకు అవసరమైన విత్తనాన్ని పంపిణీ చేయాలన్నారు. విత్తనాలు పక్కదారి పట్టకుండా చూడాలన్నారు. ఎవరికైతే ఉపయోగపడుతుంతో ఆ రైతులు మాత్రమే వేరుశెనగను తీసుకోవాలన్నారు. అవసరం లేకుండా విత్తనం తీసుకొని పక్కన అమ్ముకునేలా చేసుకోరాదని ఆమె సూచించారు. అనంతరం రైతులకు వేరుశనగ విత్తనాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్డీసి రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏడీఏ రవి, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు, ఏవోలు సోమశేఖర్, శ్రీవాణి, రాకేష్, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి చుక్కను సద్వినియోగ పరుచుకోవాలి

గురించి భావితరాలకు చెట్లు ఆవశ్యకత గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్ అందరి చేత పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఇది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యతని ప్రతి నీటి బొట్టును ఆధా చేసుకుందామని ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పుట్టపర్తి లోని ఎద్దుల కొండలో మొక్కలు నాటామని పర్యావరణాన్ని రక్షించే ఈ బృహత్తర కార్యక్రమంలో నేను పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇస్తుందని. చెట్లు మానవ జీవన మనుగడకు ఎంతో ఉపయోగపడతాయని. ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను నాటి మరొకరికి ఆదర్శంగా నిలచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందురుపై ఉందని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వంటి వస్తువులను పూర్తిగా నిషేధించాలని. అంతేకాకుండా వర్షాలు సమృద్ధిగా కురవాలన్న కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యపరమైన ఆక్సిజన్ మానవ జీవన మనుగడకు అందించాలన్న చెట్లు ఎంతో అవసరం అని అటువంటి చెట్లను నరకకుండా అటవీ సంపదను కాపాడుకొని భావితరాలకు మనం బాసటగా నిలుస్తూ. చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి నీటి చుక్క కూడా వృధా చేయకుండా కాపాడుకుందామని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,తో పాటు శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్, సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా అధికార యంత్రాంగం, అటవీ శాఖ అధికారులు,ఒకసారి సేవాదళ్ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చెట్లను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాధ్యతలు చేపట్టిన కక్కలపల్లి హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి

**అనంతపురం, జూన్ 5 మనంన్యూస్:** అనంతపురం రూరల్ మండలంలోని కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా గొర్తి వెంకటస్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరచి, మొక్కలు కూడా నాటారు. రూరల్ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆదివారమే జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. విడపనకల్ మండలం పాల్తూరు మెయిన్‌స్కూల్ హెడ్మాష్టర్‌గా పనిచేస్తున్న ఆయనను సాధారణ బదిలీల్లో భాగంగా ప్రభుత్వం ఇక్కడ నియమించింది. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ., (ఆర్థిక శాస్త్రం) బి.ఎడ్., (సోషల్ స్టడీస్), ఎం.ఫిల్., పూర్తిచేశారు. సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్.జి.టి.)గా 1996 డి.ఎస్సీలో ఎంపికై ప్రాథమికవిద్యారంగంలోవిశేషసేవలంది స్తున్నారు. ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు గొర్తి వెంకటస్వామి సుదీర్ఘ సేవలకు ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని గత ఏడాది అందుకున్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డును గతంలో అందుకున్నారు. ఈ ఏడాది జనవరిలో ప్రజా కళావేదిక



ఆధ్వర్యంలో తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయనకు పురస్కార ప్రదానం చేశారు. మూడు దశాబ్ధాలుగా విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న గొర్తి వెంకటస్వామికి ఈ సందర్భంగా దుశ్శాలువా కప్పి, ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. విడపనకల్ మండలం పాల్తూరుమెయిన్‌స్కూల్‌హెడ్మాష్టర్‌గా వెంకటస్వామి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, శ్రీవెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారుగా, నల్లాని రాజేశ్వరి ఫౌండేషన్ ముఖ్య సలహాదారుగా ఆయన పనిచేస్తున్నారు. గతంలో యాడికి మండల ఉత్తమ టీచర్‌గా రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నుంచి అవార్డు పొందారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని 2022 సెప్టెంబర్‌లో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులమీదుగా అందుకున్నారు. ఎన్టీఆర్ శతజయంతోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీవెంకట పద్మావతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయనకు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం లభించింది. తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఎం. సుగుణమ్మ, తుడా మాజీ చైర్మన్ ఎం. నరసింహ యాదవ్ తదితరులు 2023 మే 9న తిరుపతి యూత్ హాస్టల్లో ఘనంగా సత్కరించారు. విద్యారంగంతో పాటు సాహిత్య, సాంస్కృతిక, కళా, సామాజిక సేవారంగాల్లో వెంకటస్వామి తన వంతు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లల సమగ్రాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య సంరక్షణ కోసం విశేషకృషి సాగిస్తున్నారని గుర్తుచేశారు. ప్రతిభ, నిబద్ధత, సేవాభావంతో ఎన్టీఆర్ జాతీయ పురస్కార గ్రహీత, డా. సర్వేపల్లి జాతీయ అవార్డు అవార్డు అందుకున్న గొర్తి వెంకటస్వామి కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాష్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం పట్ల పలువురు కవులు, టీచర్లు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తంచేశారు.

# మెళవాయి గ్రామంలో పల్లె నిద్ర చేపట్టిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





**మడకశిర,జూన్ 05,మనం న్యూస్:** మడకశిర,మండలం,పంచాయతీ కేంద్రమైన మెళవాయి గ్రామంలో బుధవారం రాత్రి ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు.మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ తదితరులతో కలసి పల్లెనిద్ర కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలనుతెలుసుకుని వాటిని పరిష్కరించడానికే 'పల్లెనిద్ర' కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో పర్యటించి ప్రతిఒక్కరినీ పలకరించడం తమకు ఎంతో ఆనంద కలిగించిందన్నారు. ప్రభుత్వ పథకాలు అందుతు న్నాయా? అధికారులు అందుబాటులో ఉంటున్నారా? అంటూ గ్రామస్తులను అడిగితెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజి, వీధిదీపాలు, పెన్షన్లు, రేషన్‌కార్డుల వంటి సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రావడంతో స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలోని సొంత ఇల్లు లేని వారి జాబితా వారం రోజులు లోపల సిద్ధం చేయాలని సచివాలయ సిబ్బందిని అయన ఆదేశించారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తామని గ్రామ స్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాత్రి వరకు ప్రజాసమస్యలు తెలుసుకున్న అయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోనే బసచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, క్లస్టర్ ఇన్చార్జులు నాగరాజు, నరేష్ కన్నా,డీలర్లు నరసే గౌడ్, సోము,రామకృష్ణ,హనుమంతరాయప్ప,నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పచ్చని చెట్లు ప్రగతికి సోపాన - పర్యావరణాన్ని కాపాడుదాం

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**



**ఆత్మకూరు జూన్ 5 మనం న్యూస్ :** పచ్చని చెట్లు ప్రగతికి సోపానం సమన్వయంతో అందరూ పర్యావరణాన్ని సంరక్షించుకుందామని మాజీ మంత్రి రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని పంపనూరు గ్రామం లో నేషనల్ పార్కు నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఫారెస్ట్ అధికారులు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరయ్యారు కార్యక్రమంలో భాగంగా పార్కులో మొక్కలు నాటారు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడుతూ పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలని ఆదేశించారు సందర్భంగా మదిగుబ్బ గ్రామస్తులు గ్రామ సమస్యల పట్ల కలెక్టర్కు తెలియజేసి వినతి పత్రం సమర్పించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య తెలుసుకొని పరిష్కరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చి వెళ్ళిపోయారు అనంతరం ఫారెస్ట్ అధికారులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరై ప్రజ్వల జ్యోతిని వెలిగించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు కాలుష్యం నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు నాటడం తోపాటు వాటిని పెంచడంలో పెద్ద తీసుకోవాలని సూచించారు 2015లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పంపనూరు పార్కును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సంబంధిత మంత్రులతో మాట్లాడి 120 ఎకరాలలో పార్కు అభివృద్ధికి పాటుపడ్డానన్నారు పంపునూరు సమీపంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలు సుబ్రహ్మణ్యస్వామి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాలు ఉండడంతో వేలాది మంది భక్తులు హాజరై దర్శనం చేసుకోవడం జరుగుతుంది భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణము పార్కులో దొరుకుతుందన్నారు సాధించిన ఘనత టిడిపి పార్టీది అన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం అధికారులు పర్యావరణానికి సంబంధించిన సలహాలు సూచనలు ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోబులు ఆర్డీవో కేశవ నాయుడు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్ సీఈఓ పంపనూరు సర్పంచ్ ఏరి స్వామి టిడిపి మండల కన్వీనర్ సీనా జిల్లా వ్యవసాయఅధికారి రవికుమార్ ఎమ్మార్వో లక్ష్మీ నాయక్ ఫారెస్ట్ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# ఘనంగా వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశం



**గార్లదిన్నె జూన్ 5 మనంన్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారిణి కె. యం. శిరీష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 39 రోజుల వేసవి విజ్ఞాన శిబిరం (సమ్మర్ క్యాంపు) ముగింపు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిశిరీష మాట్లాడుతూ పిల్లలు అభివృద్ధి చెందాలంటే పుస్తక పఠనము చాలా అవసరమని పుస్తక పఠనం వల్ల పిల్లల్లో మేధాశక్తి పెంపొందుతుందని కొనియాడారు, చిన్నతనంలోనే గ్రంథాలయం రావడం అలవాటు చేసుకోవడం వలన భవిష్యత్తులో మంచి చక్కటి బాట వేస్తాయని ఉన్నతంగా ఎదిగే అవకాశం కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 39 రోజుల పాటు వేసవి విజ్ఞాన శిబిరం (సమ్మర్ క్యాంప్) నిర్వహించిన కార్యక్రమంలో కథలు చెప్పడం, పుస్తకాలు చదవడం, క్విజ్,చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్, చెస్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాధికారిణి చేత బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# రాప్తాడును పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతాం

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**



**రాప్తాడు, జూన్ 5,మనంన్యూస్:** రాప్తాడు మండల కేంద్రంలోని పండమేటి వెంకటరమణ స్వామి ఆలయం సమీపన పండమేటి వంకకు ఇరు వైపలా అభివృద్ధి పనులు చేయించి పర్యాటక రంగంగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. గురువారం రాప్తాడులో ని పండమేటి రాయుడు ఆలయాన్ని సందర్శించి పూజలు చేయించారు. అనంతరం పండమేరులో నిల్వనీటినిపరిశీలించిపర్యాటకరంగంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ కొండప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కృష్ణయ్య, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు, గంగలకుంట రమణ, రాప్తాడు స్థానికులు పాల్గొన్నారు.

# పీడ విరగడై, సుపరిపాలన మొదలై ఏడాది

**బాణాసంచా తెలిసి సంబరాలు చేసుకున్న జనసేన శ్రేణులు**

**అనంతపురం జూన్ 5 మనంన్యూస్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకలుగా సంక్రాంతి, దసరా, దీపావళి లాంటి పండుగల్ని మైమరిపించేలాగా జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు, అనంతపురం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ ఆధ్వర్యంలో అనంతపురము మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న జెండా సర్కిల్లో దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చి ఘనంగా వేడుకలు జరుపుకున్న జనసేన నాయకులు కార్యకర్తలు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది రెడ్డివారి జయరాం రెడ్డి, వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అరవకూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**కూడేరు జూన్ 5 మనం న్యూస్** : కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామం నందు గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అరవకూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో,శ్రీ సిద్ధప్ప ఈశ్వరుడుస్వామి దేవాలయంనందుమొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో అరవకూరు టీడీపీగ్రామఅధ్యక్షులుబంది శ్రీరాములు. మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్, పుట్టానరేష్,కురుబశ్రీనివాసులు,బందిసంగప్ప,ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్,శేఖర్, పుట్టాశ్రీనివాసులు,బట్టిసంగప్ప,బాష,కురుబ సిద్ధప్ప,క్రిష్టప్ప, విశ్వనాథ,ఏరికల రమేష్ వీరితోపాటు గ్రామ ప్రజలు పాల్గొని మొక్కలు నాటడం జరిగినది..

## వంద బారికేడ్లను బహుకరించిన కిమ్స్ సవీర ఆస్పత్రి




**అనంతపురం, జూన్ 5, మనంన్యూస్ :** అనంపురం పోలీస్ విభాగానికి కిమ్స్ సవీర ఆస్పత్రి 100 బారికేడ్లను అందజేసింది. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ బారికేడ్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ కు అందజేసినట్లు కిమ్స్ సవీర ఆస్పత్రి సీఓఓ సిద్దారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ.. అనంతపురం పట్టణం మీదుగా, జాతీయ రహదారి వెళ్తుంది, అలాగే పట్టణంలో అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి, ప్రమాదాలను తగ్గించడానికి బారికేడ్లు ఎంతగానే పయోగపడతాయన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ వంద బారికేడ్లను అందించినందుకు కిమ్స్ సవీర ఆస్పత్రి యాజమాన్యంకు అభినందనలు తెలియజేశారు.

## పచ్చని చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

– సబ్ రిజిస్టర్ నరసింహ మూర్తి

**మడకశిర,జూన్ 5,మనంన్యూస్:** పచ్చని చెట్లను పెంచుదాం, పర్యావరణాన్ని కాపాడుకుందామని మడకశిర సబ్ రిజిస్టర్ నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా కోటి మొక్కలు పెట్టాలన్న రాష్ట్ర చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం ఆవరణంలో గురువారం పచ్చని చెట్లుమొక్కలుపెట్టి నీరు పోయడం జరిగిందన్నారు.పచ్చని చెట్లు మొక్కలుపెట్టి పెంచితే అవి పెద్దవి అయిన తర్వాత నీడనివ్వడంతో పాటు ఆరోగ్యవంతంగా జీవించేందుకు పచ్చని చెట్లు ఎంతగానో దోహద పడుతాయిన్నారు.తద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటు పడుదామని సబ్ రిజిస్టర్ నరసింహ మూర్తి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పారిజాత,జూనియర్ అసిస్టెంట్యుగంధర్ కార్యాలయం సిబ్బంది తదితరులు ప్రజలు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి.. ఆర్డీటీ

- సంస్థను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ
- వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ డిమాండ్
- తక్షణం ఆర్డీటీకి ఎస్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలి
- మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్రకు సంఘీభావం



**కళ్యాణదుర్గం, జూన్ 5, మనంన్యూస్** : ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ పేదలపాలిట పెన్నిధి అని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన 'ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర' గురువారం బ్రహ్మసముద్రం మండలంలో కొన సాగింది. బొమ్మగానిపల్లి తండా వద్ద యువజన విభాగం నాయకులు తలారి రంగయ్యకు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఐదున్నర దశాబ్ధాలుగా ఆర్డీటీ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని, ఎంతో మంది పేదల జీవితాల్లోవెలుగులు నింపిందన్నారు. నిరుపేదలకు విద్య, వైద్యాన్ని అందించి సొంతింటి కలను సాకారం చేసిందని తెలిపారు. ఏడాది కాలంగా ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ అందిస్తున్న సేవలకు అంతరాయం కలుగుతోందన్నారు. తక్షణం ఆర్డీటీ సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్‌సీఆర్‌ఏ) రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఆర్డీటీ సంస్థ మత సంస్థ కాదని, మానవత్వంతో సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తించాలని కోరారు. ఇటీవల ఆర్డీటీ సంస్థఏటానిర్వహిస్తున్నఆర్డీటీ సెట్‌ను నిలిపివేయడంతో ప్రతిభ ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కలిగిందన్నారు. ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కాకపోతే భవిష్యత్‌లో మరిన్నిసేవలుఆగిపోతాయని,దీని వల్ల అంతిమంగా పేదలకే నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ఆర్డీటీ మనుగడ ప్రశ్నార్థకంగా మారితే భవిష్యత్‌లో గ్రామగ్రామానఉద్యమం ప్రారంభం అవుతుందని అన్నారు.కార్యక్రమంలో వైసీపీ యువ జన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు దాదా ఖలందర్, ప్రతాప్, యువజన విభాగం కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు తలారి చరణ్, యువజన విభాగం జిల్లా కార్యదర్శులుమైను,వేణుగోపాల్, వాలంటీర్ విభాగం కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు షెక్షా, విద్యార్థి విభాగం కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు అజయ్, వైసీపీ ఎస్టీ సెల్ అనంతపురం నగర ఉపాధ్యక్షుడు అంజినాయక్ పాల్గొన్నారు.

## మడకశిరలోని పలు వార్డులలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటన

- సమస్యలు పరిష్కారానికి చర్యలు
- అస్పత్రి సందర్శన
- ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు



**మడకశిర,జూన్ 05,మనంన్యూస్:** మడకశిర నగర పంచాయతీ పరిధిలోని 13,14 వార్డులలో గురువారం ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు విస్తృతంగా పర్యటించారు.ఉదయం టీ టైమ్ విత్ ఎంఎస్ రాజు కార్యక్రమం ద్వారా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఇంటింటా ప్రజల వద్దకు వెళ్లి స్వయాన కాలనీ ప్రజలు,మహిళలను సమస్యలను అయన స్వయాన అయన అడిగి తెలుసుకు న్నారు.ఈ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా తనవంతు బాధ్యతగా పాటు పడుతానన్నారు.ఓ వృద్ధురాలు ఎమ్మెల్యే వద్దకు వచ్చి అయ్యా మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి వెనుకభాగంలో ఉంటున్న తమ ఇంటికి దారిలేక నానా అవస్థలు పడుతున్నానని విన్నవిం చడంతో ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు. మరు గు దొడ్ల నిర్మాణానికి ప్రత్యేక పైపులైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అదే విదంగా ప్రభుత్వ ఆసుపత్రి వెనుకభాగం కొండ ప్రాంతంలో నివశిస్తున్న ప్రజలు తమ నివాసాల వద్ద మరుగుదొడ్లు నిర్మించుకునే వీలు లేకుండా పోయిందన్నారు. మరుగుదొడ్డి తవ్వడానికి మొత్తం కొండభాగం కావడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. దీనిపైఅయన సంబంధిత అధికారులను పిలిపించి, ప్రత్యేక పైపులైన్ల విధానం ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, అవసరమైన వారికి మరుగు దొడ్లు నంజూరు చేయాలన్నారు. డ్రైనేజీల నిర్మాణానికి ప్రజలు కూడా బాధ్యతగా





సహకరించాలన్నారు.ప్రజల ఇళ్లల్లో నుండి మురుగునీరు రోడ్ల మీదకు రావడాన్ని అయన స్వయాన పరిశీలించారు.మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ వచ్చి చెత్త తీస్తున్నారా? వీధిదీపాల నిర్వహణ సక్రమంగా ఉందా? మంచినీరు సమయానికి అందుతుందా? ఏమైనా సమస్యలు ఉన్నాయా?అనిప్రజలనుఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వఅస్పత్రిని అయన సందర్శించారు.ఈ సందర్బంగా అయన అస్పత్రి సిబ్బందితో మాట్లాడుతూవైద్యంఅనంతరం రోగులు సంతృప్తితో ఆనందంగా ఇళ్లకు వెళ్లే విదంగా డాక్టర్లు రోగులకు వైద్య సేవలు అందించాల న్నారు.మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ అసిస్టెంట్ ఇంజనీర్ మురళీదర్, సిబ్బంది, కౌన్సిలర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ చదువు సమగ్రా అభివృద్ధికి నెలవు

- అడ్మిషన్లు ప్రారంభం
- మడకశిర సీడీపీఓ నాగమల్లేశ్వరి

**మడకశిర,జూన్ 05,మనంన్యూస్:** అంగన్వాడీ చదువు సమగ్రా అభివృద్ధికి నెలవు నని ఐసిడిఎస్ మడకశిర ప్రాజెక్ట్ సీడీపీఓ నాగమల్లేశ్వరి తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రాలలో చదువులు నేర్చుకునేందుకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో అందించే సదుపాయలను ఆమె వివరించారు. నేర్చుకోవడానికి అనువైన వాతావరణం,పిల్లలను ప్రేమగా, జగ్రత్తగా చూసుకునే ఉపాధ్యా యులు,ఆయమ్మలు ఉంటారన్నారు.ఆటపాటలతో నేర్చుకునేందుకు రకరకాల ఆటవస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇంగ్లీష్, తెలుగురైమ్స్, కథలు,పాటలు,సృజనాత్మ కతా,కృత్యాలు,ప్రకృతిసందర్శన,ఫీల్డ్ ట్రిప్స్ ద్వారా ప్రత్యేక్ష అనుభవాలు,చదవ డానికి, కావాల్సిన నైపుణ్యాలుపట్ల ప్రత్యేక శ్రద్ధ,గణితం నేర్చుకోవడానికి కావాల్సిన నైపుణ్యాలు,పిల్లల ప్రగతిని తెలియజేసే పేరెంట్స్,టీచర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం జరుగుతు ందన్నారు. కావున తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించవల్సిందిగా ఆమె కోరారు.మరిన్ని వివరాలు కోసం ఆయా గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రం ఉపాధ్యాయులను సంప్రదిం చాల్సిందిగా సీడీపీఓ నాగమల్లెశ్వరి తెలిపారు.



# చెట్లే ప్రగతికి మెట్లు... చెట్లు నరికితే ఇక్కట్లు

▪ మొక్కలు నాటండి...పర్యావరణాన్ని రక్షించండి...కాలుష్యాన్ని నివారించు... భూమిని బతికించు ▪ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె జూన్ 5 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నార్పల మండలం, గుగూడు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డిటి కేశవ నాయుడు తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ మనందరి కర్తవ్యం, పర్యావరణాన్ని కాపాడటానికి కృషి చేద్దామని పేర్కొంటూ, మొక్కలు విరివిగా నాటుతామని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని, ప్లాస్టిక్ కవర్లను,వస్తువులను నివారించి,బయోడిగ్రేడబుల్ బ్యాగులు వాడుదామని అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, హాజరైన ప్రజలచే ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరము కృషి చేయాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సవరణ చట్టం మేరకు ఒక్కసారి వాడి, పడేసే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, సరఫరా మరియు వినియోగాన్ని నిషేధిద్దామని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి, జీవరాశి మనుగడకు పెనుముప్పుగా మారినాయని శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛ హరితాంధ్ర కోసం కలిసి కట్టుగా అడుగేసి,ప్లాస్టిక్‌పెనుభూతాన్ని తరిమేద్దామని కోరారు. కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీపేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకృతిని కాపాడేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేబట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ పర్యటిస్తే, ఆ ప్రాంతాల్లో పెరిగిన చెట్లను నరికించిన ఘనత వైసీపీ నేత జగన్ కు దక్కిందని విమర్శించారు.



# ప్రభుత్వ రాయితీ విత్తన వేరుశనగకు రిజిస్ట్రేషన్లు చేసుకోండి

– మండల వ్యవసాయ శాఖ అధికారి వీరనరేష్



**గుడిబండ,జూన్ 05,మనంన్యూస్:** రొళ్ల మండలంలోని రైతు సేవా కేంద్రాలలో విత్తన వేరు శనగ కాయలు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా గుడిబండ మండలం వ్యవసాయశాఖ అధికారి వీరనరేష్ తెలిపారు.గురువారం తనకార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ2025 ఖరీఫ్ సీజన్ లో వేరుశనగ పంట సాగుచేసే రైతులకు ప్రభుత్వం 40%శాతం రాయితీతో పంపిణీ చేయనున్న విత్తన వేరుశనగ కాయలు కావాల్సిన రైతులు తమ పేర్లను మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు గుడిబండ మండలానికి 2వేలు క్వింటాళ్ల కె -6 రకం విత్తన వేరుశనగను ప్రభుత్వం కేటాయించిందన్నారు. కె -6 రకం విత్తన వేరుశనగ 30 కేజీల బస్తా పూర్తి ధర రూ.2790/- కాగా,40 శాతం సబ్సిడీ పోనూ రైతు వాటాగా రూ.1674/- చెల్లించాలన్నారు. రూ.2460/- కాగా, సబ్సిడీ పోనూ రైతు వాటా క్రింద అర ఎకరం వరకు (30 కేజీల వేరుశనగ బ్యాగ్ ) ఒక బ్యాగ్, అర ఎకరం నుంచి ఎకరం వరకూ 2 బ్యాగులు, ఒక ఎకరం నుంచి ఆ పైన భూమి వున్న రైతులకు 3 బ్యాగులు గరిష్ఠంగా పంపిణీ చేయబడునన్నారు. వేరు శనగ పంట వేయదలచిన రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్కు, ఆధార్ కార్డుతో తమ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి విత్తన కాయలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ఏఓ తెలిపారు. కావున మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ వీరనరేష్ కోరారు.

# ప్రతి ఒక్క పౌరుడు మొక్కలు నాటాలి



**గార్లదిన్నె జూన్ 5 మనం న్యూస్ :** ప్రతి ఒక్క పౌరుడు మొక్కలు నాటాలి అని ఎంపీడీవో యోగానంద రెడ్డి పేర్కొన్నారు. కార్యాలయాల ఆవరణలో మొక్కలను గురువారం నాటారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ప్రోత్స హించడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రకృతి లేకుండా జీవితం సాధ్యం కాదని దీని కోసం పర్యావరణాన్ని సురక్షి తంగా ఉంచడం కోసం పర్యావరణం కలుషితం కాకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యు ఆర్వో డి దామోదరమ్మ , పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్ , మండల కన్వీనర్ పాండు గేట్ కృష్ణారెడ్డి , ఈశ్వరయ్య, గుత్తా హరి, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం జూన్ 5 మనం న్యూస్ ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వాకింగ్ ట్రీట్‌లో గురువారం నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్యక్రమానికి విశిష్టతను చేకూర్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ"పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతయని అన్నారు. పచ్చదనం పెరిగితే, ఆరోగ్యం పెరుగుతుందన్నారు.. నేడు నాటిన ఈ మొక్కలుభవిష్యత్‌లోమనకు నీడను ఇవ్వగలవన్నారు.కనుక నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు.కార్యక్రమంలో పి.వి.ఎన్ మాధవ్, మధుకర్ జీ, పల్నాడు జిల్లాబీజేపీఅధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



**గార్లదిన్నె జూన్ 5 మనంన్యూస్ :** మండలం పరిధిలోని మర్తాడు గ్రామంలోపర్యావరణపరిరక్షణదినోత్సవంసందర్భంగా,సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీఆదేశాల మేరకు , మర్తాడు ఉపసర్పంచ్ చల్లా నాగరాజు, ఎంపీటీసీ బోయ రాజు,టెక్నికల్ అసిస్టెంట్ సుగుణ , ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆవుల శ్రీనివాసులు గ్రామ ప్రజలు ఉపాధి కూలీలు మొక్కలు నాటారు.

# యోగ మనకు మన సమాజానికి ఆరోగ్యకరం"



**అనంతపురం సిటీ ప్రతినిధి జూన్ 5 మనంన్యూస్ :** యోగాసనాలు వేయడం ద్వారా మనకు మన సమాజానికి ఆరోగ్యకరమని శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ఆరోగ్యం చేకూరు తుందని డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి , తెలిపారు. గురువారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆవరణం లోనర్సింగ్ విద్యార్థులతో పాటు కళాశాల సిబ్బందికి యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ, నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చ న్నారు.అలాగే ప్రతి

డిఎంఅండ్‌హెచ్ఓ డా.ఈ.బి.దేవి

ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద,ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోం న్నారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు.యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసు కోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది యోగ అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ కార్యక్రమంలో డిఐపిఆర్ఓ పి. గురుస్వామి శెట్టి, నర్సింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ అనంతమ్మ ,ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. లాల్యానాయక్,డా.భాస్కర్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురురాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, ట్యూటర్ అనురాధ ,నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**సింగనమల జూన్ 5 మనంన్యూస్ :** మండల పరిధిలోని లోలూరు గ్రామంలోగురువారంపర్యావరణదినోత్సవంసందర్భంగామొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ భాగ్యమ్మ,తెలుగుదేశం పార్టీ నాయకులు బండి కొండయ్య,అనంతనేనిచౌదరి,కరణంఒ.బులేష్,నాయుడు ,డీలర్ నారాయణ స్వామి,ఉపాధి హామీ కూలీలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని కోరారు.



# మొక్కలు నాటిన టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ



**చెన్నేకొత్తపల్లి జూన్ 5 మనంన్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగామహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధిశ్రామికులుఏర్పాటుచేసిన పారంపండ్ లను పరిశీలించి రైతు నాగేంద్ర రెడ్డి పొలంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరిమొక్కలనునాటారు. వ్యవసాయ అధికారులు రైతులు తో మాట్లాడుతూ పారంపండ్ లు ఏర్పాటు చేయడం ద్వారా వర్షాకాలంలో నీటిని నిల్వ చేసుకుని పొలాలకు పారించవచ్చు, పశువుల నీటి అవసరాలు తీర్చుకోవచ్చు, నీటినిల్వల ద్వారా వాతావరణ మార్పుల నుంచి పంటలను రక్షించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సురేష్ బాబు, స్పెషల్ ఆఫీసంమురళీమోహన్, ఎంపీడీవో బాలకృష్ణుడు, ఈఓఆర్డి అశోక్ నాయక్, ఏపీఓలు జయమ్మ, గోవింద రాజులు నాయక్, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**గుత్తి రూరల్ జూన్ 05 మనం న్యూస్ :** గుత్తి మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీ నందు గురువారం సచివాలయ సిబ్బంది మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు.ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ గురు మస్తాన్, పంచాయతీ సెక్రెటరీ సమీర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పర్యావరణంలో కాలుష్యం అయిందని వాటిని నియంత్రించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలియజేశారు. అంతేకాకుండా ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణానికి మేలు చేయాలని కోరారు. కొత్తపేట గ్రామం నందు ప్రతి ఇంటి వద్ద ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమం ప్రతి ఒక్కరి బాధ్యతని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర దేవస్థానం ఆలయ హుండీలోని నగదు లెక్కింపు



**కూడేరు జూన్ 5 (మనంన్యూస్)** అనంతపురం జిల్లా కూడేరు మండల పరిధిలోని శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవాలకు హాజరయ్యారు ఈ సందర్భంగా హుండీలలో భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి వన్నూర్ప స్వామి పర్యవేక్షణలో హుండీలను లెక్కింపు చేయడం జరిగింది. ఈ లెక్కింపులో 3,80,594-00 ( మూడు లక్షల ఎనబై వేల ఐదు వందల తొంబయ్ నాలుగు రూపాయలు )వచ్చింది. ఈ మొత్తం 3 నెలలకు గాను వచ్చింది. ఈ కార్యక్రమంలో సంగప్ప, ప్రవీణ్ స్వామి, అర్చకులు మహేష్ స్వామి, ఆలయ సిబ్బంది సాయినాథ్ సునీత తదితరులు పాల్గొన్నారు

# యస్‌డిజియస్ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**హిందూపురం టౌన్ జూన్ 05 (మనం న్యూస్) :**స్థానిక యస్.డి.జి.యస్ కళాశాలలో యన్‌సిసి ,యన్‌యస్‌యస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథులుగా కళాశాల కమిటీ వైస్. ప్రెసిడెంట్ దాస సురేష్ పాల్గొన్నారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె. యస్. వి. యస్ ప్రసాద్,ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. నాగేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. యన్‌సిసి ఆఫీసర్ యమ్. ఆర్ ఫణింద్ర, యన్.యస్. యస్ పీవో బి. రాజన్న పాల్గొన్నారు.యన్. సి.సి, యన్.యస్.యస్ విద్యార్థులు దాస సురేష్ చేతులు మీద చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. వక్తలు ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న సహజ మానవ నిర్మిత అంశాలని కలిపి ఒక జీవి యొక్క జీవితాన్ని ప్రభావితం చేసే వాతావరణమే పర్యావరణము నేల, నీరు, గాలి మానవ మనుగడకు అత్యంత ఆవశ్యకాలు. ఇపుడు ఈ మూడు కలుషితం అవుతూ ఉండడం భూమి మీద ఉన్న సకల జీవరాశి కి ప్రాణసంకటం అయింది. ముఖ్యంగా చెట్లు ను ఎక్కువ గా నాటాలి. ప్రతి మనిషి ఒక మొక్క నాటితే ప్రపంచం అత్యంత కలుషితం లేని వాతావరణం ఏర్పడుతుంది. పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యత,పచ్చదనమే మన జీవనానికి మూలం,మన పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్తును సురక్షితం చేయవచ్చు అని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థుల బృందం ఈ కార్యక్రమంను విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఢిల్లీలో జరిగిన పర్యావరణ సదస్సులో అనంత మేయర్ వసీమ్



**అనంతపురం. జూన్ 05 మనం న్యూస్ ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణ నగరంలోని ప్రతి పౌరుని భాద్యతయని అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ వసీమ్ పేర్కొన్నారు.భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురు వారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో అనంతపురం మేయర్ వసీమ్ పాల్గొన్నారు.ఈ సంవత్సరం “ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడమనే ఉద్దేశ్యంతో సదస్సు జరిగిందన్నారు. కాలుష్య నివారణకు దేశం లోని వివిధ నగరాల్లో చేపట్టిన కార్యక్రమాల గురించి వివిధ ప్రాంతాల్లోని వక్తలు, ప్రతినిధులు పాల్గొని ఎన్నో అంశాలు వివరించా రన్నారు. నగరాలలో నిర్వహణ లేని చెత్తాచెదారంతో ఎదురయ్యే పర్యావరణ, ప్రజారోగ్య సవాళ్లను పరిష్కరించాల్సిన తక్షణ చర్యలపై సదస్సులో తాను పాల్గొని






వివరించడం జరిగిందన్నారు. సమాజంలోని అన్ని రంగాలలోస్థిరమైన అభివృద్ధి, పర్యావరణ హితాన్ని కోరే పలు తీర్మానాలు చేసారన్నారు. సదస్సులో ఢిల్లీ ముఖ్య మంత్రి రేఖా గుప్తా, పర్యావరణం, అటవీ,వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ మంత్రి భూపెంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను పెంచిపోషించడం ప్రతిఒక్కరి బాధ్యత : ఎంపీడీఓ రామారావు

**అమరాపురం,జూన్ 05,మనంన్యూస్ :** పచ్చని చెట్లను పెంచేందుకు మొక్కలను పోషించడం ప్రతి ఒక్కరి బాధ్యతనని అమరాపురం ఎంపీడీఓ రామారావు తెలిపారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం పరిసర ప్రాంతంలో ఎంపీపీ ఈరన్న,తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి సిబ్బంది కలసి మొక్కలు పెట్టడం జరిగిం దన్నారు.అదే విదంగా ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన కోటి



మొక్కలు పెంచా లన్న నినాదంతో మండలంలోని 11గ్రామ పంచా యతీలలో కూడా మొక్కలు పెట్టి నీరు పోయడం జరిగిందన్నారు.మొక్కలు పెట్టడమే కాకుండావాటిమనమందరంతమ వంతు బాధ్యతగా పెంచి పోసిస్తే అవి పెద్ద మహా వృక్షంలా పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతా యన్నారు. చెట్లు ఉంటే క్షేమం లేకుంటే క్షమం అన్నారు. పచ్చని చెట్లు పెంచడం వల్ల ప్రకృతి సహకరిస్తుందనితద్వారావర్షాలుకురుస్తుం దన్నారు.కావునప్రతిఒక్కరుపచ్చని చెట్లు పెంచాల్సిందిగా ఎంపీడీఓ రామారావు కోరారు.ఈ కార్యక్రమంలో మండలవ్యవసా యశాఖ అధికారి మంజునాథ్, టిడిపి మండల కన్వీనర్ గణేష్,నాయకులు, ఉపాధిహామీపథకం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గుత్తి రూరల్ జూన్ 05 (మనం న్యూస్) :** గుత్తి పట్టణంలోని తాడిపత్రి రోడ్డు వద్ద గురువారం యాడికి మండలం, కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కార్తీక్ (17) గుత్తిలో జరిగే వివాహ శుభకార్యానికి ద్విచక్ర వాహనంపై ఇద్దరు వస్తుండగా వెనక నుండి మరొక ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అటువైపు వెళుతున్న లారీ కింద పడి ఒకరు మృతి చెందగా మరొకరికి స్వల్ప గాయాలతోబయటపడ్డారు.మరోబైక్ లో వస్తున్న ఇద్దరికీ గాయాల కావడంతో వారిని గుత్తిప్రభుత్వఆసుపత్రిచికిత్సకొరకుతరలించడం జరిగింది ఇకనుండి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర వైద్యశాలకు పోవడం జరిగిందని వారు తెలియజేశారు.అనంతరంపోలీసులుకేసు నమోదు చేసు కునిదర్యాప్తు చేపట్టారు.

# అనుమానాస్పదంగా యువకుడు మృతి



**ఆత్మకూరు జూన్ 5 మనం న్యూస్ :** ఆత్మకూరు గ్రామానికి చెందిన ఆవుల గోపాల్‌రెడ్డికుమారుడుమంజునాథ్ రెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు మంజునాథ్ రెడ్డి రెండు రోజుల క్రితం మరొక ఇద్దరితో కలిసి పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు వెళ్లారు తిరిగి రాలేదు పెన్నోబలం దేవాలయం సమీపాన మృతి చెందాడు విషయం తెలుసుకున్న అక్కడ పోలీసులు ఆత్మకూరు పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వగా అక్కడ వెళ్లి మృతదేహాన్ని పర్యవేక్షించారు మంజునాథ్‌రెడ్డిమృతదేహంకాలీగుర్తుపట్టలేనంతగామారిపోయిందని తెలిపారు మృతికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది పోలీసుల కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బీహెచ్ నాగరాజు అనారోగ్యంతో మృతి



**అగళి,జూన్ 05 మనంన్యూస్ :** మండలంలోని పి బ్యాడిగెర పంచాయతీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగరాజు (89) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు.మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే సి డబ్ల్యు సి రఘువీరారెడ్డి నాగరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు అనంతరం నాగరాజు మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రఘువీరారెడ్డి వెంట ఉన్న కన్వీనర్ లోకేష్,నరసేగౌడ్ మాట్లాడుతూ పంచాయతీలో అందరి మన్ననలను పొందిన నాగరాజు పంచాయితీకి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేవారని అన్నారు,కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామ పంచాయతీ ప్రజలు ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నాగరాజు భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రఘువీరారెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# తలారి రంగయ్య చేస్తోంది పాదయాత్ర కాదు.. రాజకీయ యాత్ర..

### కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని ధ్వజం



**అనంతపురం జూన్ 05 మనం న్యూస్ ప్రతినిధి:** వైసిపి మాజీ ఎంపీ తలారిరంగయ్యచేస్తోంది పాదయాత్ర కాదని అది రాజకీయ యాత్రని కళ్యాణదుర్గం దేశం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక ఆర్.అండ్.బి. అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడారు. వైసీపి నాయకులు చేస్తున్న యాత్ర పాదయాత్ర కాదని,అది రాజకీయ యాత్ర మాత్రమేనని అన్నారు.తలారి రంగయ్య మోకాళ్ళతో యాత్ర చేసినా ప్రజలు ఎవరూ నమ్మరన్నారు. అప్పటి మంత్రికి భయపడి నియోజక వర్గానికే రాలేని వ్యక్తి నేడు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. ఆర్డీటీఎఫ్.సి.ఆర్.ఏసాధనకోసంచేస్తున్న పరిరక్షణ పాదయాత్రను అడ్డుపెట్టుకొని వైసీపీ జెండాలు పట్టుకొని రాజకీయ కుట్రలు చేస్తున్నారన్నారు.

# తెలుగుదేశం మండల కన్వీనర్‌గా శ్రీనివాసులు



**చిలమత్తూరు, జూన్ 5, మనంన్యూస్:** చిలమత్తూరు తెలుగుదేశం పార్టీ టిడిపి మండల కన్వీనర్ గా ఎగవింటి శ్రీనివాసులను ఆ పార్టీ ఎంపిక చేసింది. ఈ మేరకు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసులు గురువారం ప్రకటించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీహిందూపురం పట్టణ, మండలాల కన్వీనర్ల పేర్లు ప్రకటించినట్లు పొలిటికల్‌కోఆర్డినేటర్‌శ్రీనివాసరావుతెలిపారు. ఈ సందర్భంగా కొత్త కన్వీనర్ ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

# విన్సెంట్ ఫెర్రర్ స్మృతిలో కవితల పోటీలకు ఆహ్వానం

**అనంతపురం జూన్ 05 మనం న్యూస్ ప్రతినిధి :** కరువు సీమలో అభాగ్యుల పాలిట ఆత్మబంధువైన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవా స్మృతిలో అనంతపురం తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో "ఆర్.డి.టి సేవలు - అభాగ్యులకు వరాలు" అనే అంశంపై కవితలను ఆహ్వానిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.. ఈ సందర్భంగా గురువారం జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కొప్పల మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవికాంత్ రమణ మాట్లాడుతూ స్పెయిన్ నుండి ఇండియాకు 1969లో రావడం, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ సలహా మేరకు దేశంలో అత్యల్ప వర్షపాతం కలిగి, వెనుకబడిన అనంతపురము జిల్లాను ఎంచుకోవడం జరిగిందన్నారు. కుల మతాలకు అతీతంగా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డిటి)ను స్థాపించారన్నారు. గ్రామాల అభివృద్ధికి, వ్యవసాయాభివృద్ధి, విద్య, వైద్యానికి పెద్దపీట వేసి స్వచ్ఛంద కార్యక్రమాలతో ప్రజలలో చైతన్యం తెచ్చిన మహనీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అంటూ కొనియాడారు.ఆయన సేవలు అభాగ్యుల పాలిట వరాలుగా పేదల అభివృద్ధికి దోహదం చేశాయన్నారు. మానవసేవే మాధవసేవయని విశ్వసిస్తూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అందించిన సేవలతో ప్రజలు ఆయనను దైవంగా కొలుస్తున్నారన్నారు. కాగా ఈనెల 10వ తేదీ రాత్రి 10 గంటల లోపు 73828 63523 వాట్సాప్‌నెంబర్‌కు టైప్ చేసిన కవితలను మాత్రమే పంపాలన్నారు. వచ్చిన కవితలలో న్యాయ నిర్ణేతలు ప్రకటించిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు కొరియర్ ద్వారా పంపబడునన్నారు. కావున కవులు, కవయిత్రు లందరూ పోటీలలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి, అనంతపురం మానవత్రిక సంపాదకులు తోట నాగరాజు, ఆశ్రయ అనాధాశ్రమం నిర్వా హకులు యర్రగుంట కృష్ణారెడ్డి, ప్రముఖ లవచిత్ర లఘుచిత్ర ఛాయాదర్శకులు లింగాల పవన్ పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోండి

**పుట్టపర్తి జూన్ 5 మనం న్యూస్ :** ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి రత్న పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా సంబంధిత పోలీస్ అధికారులతో గురువారం పీస్ కమిటీలతోసమావేశాలు నిర్వహించారు.బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో, పోలీసు అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్ని సర్కిల్ పరిధిలో సిఐలు, ఎస్ఐలు, పీస్ కమిటీ ముస్లిం మత పెద్దలతో సమావేశాలు నిర్వహించారు. ఏవైనా ఇబ్బందులుంటే తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశ్యం తోనే ఈ సమావేశం నిర్వహించివారితోఅభిప్రాయాలను తెలుసు కున్నారు. జూన్ 7న బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు.ముస్లింసోదరులుఎక్కువగాఉన్న ప్రాంతాలలోబక్రీదుపండుగనుఅన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలన్నారు.జిల్లాలోఎక్కడ ఎలాంటి సంఘటనలుచోటుచేసుకోకుండాఅన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు.ఏదైనా సమస్యలు ఉంటే వెంటనేపోలీస్అధికారులదృష్టికి తీసుకురావాలని సూచించారు.మతసామరస్యానికి ప్రతీగా అందరూ ఈ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనిపోలీసు అధికారులు తెలియజేశారు.



# చెట్లు లేకపోతే పక్షులు మృగాలు నశించిపోతాయి

### - చెట్లను పెంచకపోతే స్వచ్ఛమైన గాలిని కూడా కొనాల్సి వస్తుంది - సీనియర్ నాయకుడు శ్రీనివాసాచారి, డాక్టర్ క్రిష్ణప్ప



**అగళి,జూన్ 5 మనంన్యూస్ :** మొక్కలు విరివిగా నాటి వాటిని మనం కాపాడకోకపోతే, పక్షులు మృగాలు నశించిపోతాయని చెట్లను పెంచకపోతే రాబోవు రోజులలో స్వచ్ఛమైన గాలిని కూడా డబ్బు పెట్టి కొనే పరిస్థితి వస్తుందని సీనియర్ నాయకులు శ్రీనివసాచారి డాక్టర్ కృష్ణప్ప అన్నారు. గురువారం రామనపల్లి పంచాయతీ పరిధిలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఏపీ ఓ మంజునాథ్, సిబ్బంది, టీడీపీ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటి.. నీరు పోశారు. ఈ సందర్భంగా ఏపీ ఓ మంజునాథ్ మాట్లాడుతూ కరోనా సమయంలో ఆక్సిజన్ ఎంత కొరత ఏర్పడిందో మనందరికీ తెలుసన్నారు. మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే.. ఎక్కడ చిన్న స్థలం ఉన్నా అక్కడ మొక్కలు నాటి వాటిని సంరక్షించు కోవాలన్నారు. అదే సమయంలో మానవాళికి ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ ను కూడా పూర్తిగా నిషేధించాలన్నారు. ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. ఉపాధి హామీ ద్వారా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.కూలీలకు పని కల్పించాలి అన్నా ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేస్తే.. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. లేదంటే ఆ ఆరోపణలు ప్రభుత్వం మీద పడుతాయన్నారు.ఎక్కడఎలాంటి అక్రమాలు జరిగినా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితిఉండదనిస్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులుశ్రీనివాసాచార్,డాక్టర్ కృష్ణప్ప, ఏపీఓ.మంజునాథ్,ఈసీఈరప్ప, టెక్నికల్ అసిస్టెంట్లుదేవగిరి,రమేష్,ఫీల్డ్అసిస్టెంట్లు రఘు, రంగనాథ్, నాయకులు కాంతరాజు, శివన్న, శ్రీకాంత్, రంగనాథప్ప, రామచంద్రప్ప, హనుమంతరాయప్ప, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

### - ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం.. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం - న్యాయవాది, రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ వ్యవస్థాపకులు వి.వై మూర్తి





**అనంతపురం క్రైమ్ జూన్ 5 మనంన్యూస్ :** నగరంలోని స్థానిక కోర్టు రోడ్డు లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 సందర్భంగా న్యాయవాది రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ వ్యవస్థాపకులు వి.వై మూర్తి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం పచ్చనిపుడమని భావితరాలకు అందిద్దాం అనే నినాదంతో మొక్కల పంపిణీ కార్యక్రమంలో న్యాయవాది రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ వ్యవస్థాపకులు, సంస్థ అడ్వైజర్ కె.హృషికేష్ తదితరులు పాల్గొని మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని జిల్లాలో విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ అనంతపురం మహిళా కార్యదర్శి ఏ.శ్యామల, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

### జిల్లాలో మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు స్థాపనకు అవసరమైన

# భూ సేకరణ కార్యక్రమం పై గ్రామ సభలు నిర్వహించి జాబితాలు సిద్ధం చేయాలి



– జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, జూన్ 5 మనం న్యూస్ :** జిల్లాలో ఇంధన ప్రాజెక్టు స్థాపనకు అవసరమైన భూ సేకరణ కార్యక్రమం చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంధన ప్రాజెక్ట్ స్థాపనకు అవసరమైన భూ సేకరణకు సంబంధించిన అంశాలపై సమీక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్య నారాయణ రెడ్డ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూన్యూ మరియు రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్. వారి ఆధ్వర్యంలో జిల్లాలో కొన్ని వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు స్థాపనకు అవసరమైన భూమిపై సేకరించవలసి ఉన్నది కావున సంబంధిత ఆర్డీవోలు, ఎమ్మార్వోలు ఆయా మండలాలలో ప్రభుత్వ భూమి ఎంత ఉన్నది, పట్టా ఉన్న రైతులు ఇంధన ప్రాజెక్ట్ స్థాపనకు భూమిని లీజుకు ఇచ్చే రైతులు ఎకరాకు సంవత్సరానికి 31 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు, అటువంటి రైతుల నుంచి భూసేకరణ కార్యక్రమం కొరకు గ్రామసభల నిర్వహించి జాబితా సిద్ధం చేయాలని తెలిపారు, భూములను బ్లాక్ చేసి ఉండవలెను, భూములకు సంబంధించిన మ్యాపులు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ ధర్మవరం ఆర్డీవో, మహేష్, పెనుగొండఆర్డిఓ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం వేగవంతంగా ఏర్పాట్లు చేపట్టాలి



– వేగంగా పనులు జరగాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, జూన్ 05 మనం న్యూస్ ప్రతినిధి :** విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9న రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనుండగా, ఇందుకోసం వేగవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్నుఏర్పాటుచేయనున్నఅనంతపురం నగరం లోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు పనులు అనుకున్నంత వేగంగా జరగడం లేదన్నారు., అలాకాకుండా 24 గంటలు పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ప్రారంభోత్సవానికి సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలోఅడ్మిన్బిల్డింగ్లో క్లీనింగ్, పెయింటింగ్, ఎలక్ట్రిసిటీ పనులు, అవసరం మేరకు ఫర్నిచర్ ఏర్పాటు, తదితర అన్ని పనులు మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెండు షిఫ్టులలో సిబ్బందిని నియమించి పనులు చేపట్టాలన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లోగో ఏర్పాటు బాగా డిజైన్ చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్ల లేకుండాఏర్పాట్లుపూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలోఆర్. అండ్. బిఎస్ఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, డిఈ కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయి జిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక

**ధర్మవరం జూన్ 05 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హాకీ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి 8వ తేదీ వరకు భీమవరంలో జరగనున్న 15వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనే సత్యసాయి జిల్లా జట్టును ఆంధ్రప్రదేశ్ హాకీ అసోషియేషన్ వైస్ ప్రెసిడెంట్, సత్యసాయి జిల్లా సెక్రెటరీ బంధనాథం సూర్య ప్రకాష్,హాకీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బి.వి శ్రీనివాసులు ప్రకటించారు. జిల్లా జట్టులో సింధు, ప్రవిత, మధురిమా బాయ్, వైష్ణవి,హేమ,దివ్య, నసీమా,వర్ష, హర్షిత, నవ్యశ్రీ,దుర్గ,శివగంగా, శ్రీలేఖ, మోక్షిత,గుణశ్రీ, వరలక్ష్మి,ఉషశ్రీ,హర్షితలు ఉన్నారు. ఈ జట్టుకు కెప్టెన్గా సింధు, కోచ్, మేనేజర్ గా మారుతీ కుమార్, అరవింద్ గౌడ్ లు వ్యవహరించనున్నారు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి, జిల్లా జట్టును విజేతగా నిలపాలని అసోషియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలోహాకీఅసోషియేషన్జిల్లా సెక్రెటరీ సూర్యప్రకాష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీ, జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, నాయకులు జెన్నే చంద్రశేఖర్,



ఉడుముల కిరణ్ సత్య సాయి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కోచ్ హస్సేన్,తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా జట్టుకు హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్,పల్లెం వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర,మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, డైరెక్టర్లు మారుతీ,అమునుద్దీన్, ఇర్షాద్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపించి పర్యావరణాన్ని కాపాడండి

**పుట్టపర్తి జూన్ 5 మనంన్యూస్ :** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపించి పర్యావరణాన్ని కాపాడాలని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫిరోజా బేగం పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్యశాఖ కార్యాలయం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని డాక్టర్ ఫైరోజా బేగం మాట్లాడుతూ, ప్లాస్టిక్ బహుముఖ ప్రజ్ఞ కలిగినది , సరసమైనది అయినప్పటికీ, అనేక పర్యావరణ, ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని. ముఖ్యమైన ప్రతికూలతలు దాని జీవఅధోకరణం చెందకపోవడం, కాలుష్యానికి దోహదం చేయడం, విష రసాయనాల విడుదల క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత వంటి సంభావ్య ఆరోగ్య ప్రభావాలు టాప్ 10 ప్రతికూలతల యొక్క మరింత వివరణాత్మక వివరణ ఇక్కడ ఉంది జీవఅధోకరణం చెందనివి:ప్లాస్టిక్ కుళ్ళిపోవడానికి వందల లేదా వేల సంవత్సరాలు పడుతుంది, ఇది పల్లపు ప్రదేశాలలో పర్యావరణంలో నిరంతర కాలుష్యానికి దారితీస్తుంది. కాలుష్యం: ప్లాస్టిక్ వ్యర్థాలు పల్లపు ప్రదేశాలు, జలమార్గాలు మరియు మహాసముద్రాలలో పేరుకుపోయి, పర్యావరణ వ్యవస్థలను కలుషితం చేస్తాయని వన్యప్రాణులకు హాని కలిగిస్తాయి. విష రసాయనాలుప్లాస్టిక్ ఉత్పత్తి వాడకంలో రసాయనాలు కలిసి పర్యావరణాన్ని కలుషితం చేస్తాయి, క్యాన్సర్ హార్మోన్ల అసమతుల్యత వంటి ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయని ,పర్యావరణ వ్యవస్థ నష్టం:ప్లాస్టిక్ కాలుష్యం సముద్ర జీవులకు హాని కలిగించడం ద్వారా పర్యావరణ వ్యవస్థలను దెబ్బతీస్తుందని, వీటిలో చిక్కుకోవడం మరియు తినడం వంటివి ఉన్నాయి.



ఆరోగ్య ప్రమాదాలు:ప్లాస్టిక్ కంటైనర్ల నుండి తినడం లేదా త్రాగడం వల్ల రసాయన లీచింగ్ వల్ల క్యాన్సర్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దహనం:ప్లాస్టిక్ను కాల్చడం వల్ల వాతావరణంలోకి విషపూరిత పొగలు విడుదలవుతాయి, వాయు కాలుష్యం మరియు శ్వాసకోశ సమస్యలకు దోహదం చేస్తాయి. నేల క్షీణత:ప్లాస్టిక్ ఉత్పత్తిలో ఉపయోగించే ప్లాస్టిక్ వ్యర్థాలు రసాయనాలు నేల నాణ్యతను దెబ్బతీస్తాయి, మొక్కల పెరుగుదల మొత్తం పర్యావరణ వ్యవస్థ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. వనరుల క్షీణత:ప్లాస్టిక్ ఉత్పత్తి చమురు, వాయువు వంటి పునరుత్పాదక వనరులపై ఆధారపడి ఉంటుంది, ఇది వనరుల క్షీణతకు దోహదం చేస్తుంది. రీసైక్లింగ్ ఖర్చు: రీసైక్లింగ్ ఒక ఎంపిక అయినప్పటికీ, అది ఖరీదైనది మరియు శక్తితో కూడుకున్నది కావచ్చు చాలా ప్లాస్టిక్లు పునర్వినియోగ పరచబడవు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిని మరియు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్సిడి /ఆర్బిఎస్కే, ప్రోగ్రామ్ ఆఫ్ సర్ టీబీ, డిప్యూటి డిఎంఅండ్హెచ్ఓ ధర్మవరం డిప్యూటీ కదిరి, జిల్లా ఎపిడెమీయోలాజిస్టు హాజరై ప్రోగ్రాం విజయవంతంగా జరిపించడం జరిగింది.

# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి





**గుడిబండ,జూన్ 05,మనంన్యూస్:** గుడిబండ మండలంలోని సింగేపల్లి గ్రామంలోని శ్రీ పాతలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం జరిగిన మోపురుగుండు గ్రామానికి చెందిన బంగారు లింగప్ప,పార్వతమ్మ దంపతుల కుమార్తె నింగమ్మ వెడ్స్ వసంత్ ల శుభ వివాహం ముహూర్తం నకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి హాజరై పాలుపోసి,అక్షింతలువేసి వధు వరులను ఆశీర్వదించారు. ఇరు కుటుంబ సభ్యులకు అయన శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ఆహ్వానం మన్నించి దేవాలయంలో నిర్వహించిన పెళ్లి వేడుకలు హాజరైన నూతన వధువరులను దీవించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం



**హిందూపురం టౌన్ జూన్ 5 మనంన్యూస్ :** పౌర గ్రంథాలయ శాఖ ఆంధ్రప్రదేశ్వారిఅధీనంలోగల అన్ని గ్రంథాలయాలలో భాగంగా గురువారం హిందూపురం పట్టణంలో ధర్మపురం నందు ఉన్న గ్రంథాలయంలో జరిగిన సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ లో ప్రత్యేక అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనడం వలన వారిలో ఉన్న సృజనాత్మకత తెలుస్తుందని, విద్యార్థి దశ నుండే విజ్ఞానంను పెం పొందించుకోవచ్చుని నేటి బాలులే రేపటి పౌరులు, రేపటి పౌరులే దేశాన్ని నిర్మించే రథసారథులని, భవిష్యత్లో విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలో స్థిరపడతారని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ. గంగప్ప, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మెంబర్లు కల్లూరు రాఘవేంద్ర, ఉమర్ ఫరూక్, ఎమ్.సి. గంగాధర్, ఉపాధ్యాయులు శ్రీశైలం, అఫ్జల్ బాషా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తేదేపా కన్వీనర్లను అభినందించిన టిడిపి నాయకులు

**హిందూపురం టౌన్ జూన్ 05 మనంన్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశానుసారం తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ ,రూరల్ మండల అధ్యక్షుడు హెచ్ ఎన్ రాముని గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీర్వాదంతో నూతనముగా ఎంపిక చేసిన కన్వీనర్ లను అభినందిస్తున్నామన్నారు. నూతన కన్వీనర్ లకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, అంజినప్ప, పరిమళ, చెన్నమ్మ, శ్రీదేవి , బాచి తది తర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా డిసి మారుతి పెళ్ళిరోజు...

– మారుతికి శుభాకాంక్షలు తెలిపిన తోటా వేణు, వైసిపి నేతలు



**సోమందేపల్లి టౌన్ 5 మనం న్యూస్** : సోమందేపల్లి మండల వైసిపి యువ నాయకులు డిసి మారుతి పెళ్ళి రోజు గురువారం కావడంతో అభినందనలు వెల్లువ వెలువెత్తింది. ఈ సందర్భంగా సోమందేపల్లి పట్టణ యువత అద్యక్షుడు తోటా వేణు తన మిత్ర బృందంతో కలిసి డిసి మారుతితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తోటా వేణు తన మిత్రులు రమన,పవన్‌తో కలిసి డిసి మారుతికి కేక్ తినిపించి విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు విషెస్‌లో అందజేశారు.

## వెన్నుపోటు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

వైసీపీ మండల కన్వీనర్ తనకంటి జయప్ప



**అముడగూరు జూన్.5 మనంన్యూస్ :** ఆమడగూరు మండల ప్రజలు పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తిలో వెన్నుపోటు నిరసన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అమడగూరు వైసీపీ మండల కన్వీనర్ తనకంటి జయప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పార్టీ అధ్య క్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పుట్టపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద వెన్నుపోటు నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, మహిళలకు కృతజ్ఞతలు అని తెలిపారు.

## పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనింగ్ డిఎస్పి ఉదయ్ పావని

**అమడగూరు జూన్ 5 మనం న్యూస్** : శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు మండల పరిధిలోని గుండువారపల్లి గ్రామం నందు ఏర్పాటుచేసిన పల్లెనిద్ర కార్యక్రమంలో ట్రైనింగ్ డిఎస్పి ఉదయపావని మాట్లాడుతూ రాష్ట్రంలో సైబర్ నేరగాళ్ల రోజురోజుకు అధిక సంఖ్యలో పెరగడం వలన వారి నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రిపూట రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు చేతి కర్రలతో పాటు గుంపులు గుంపులుగా వెళ్లడం వలన అడవి జంతువుల నుంచి రక్షణ పొందవచ్చు,అలాగే మీ బోర్వెల్స్ కేబుల్ మరియు స్టాటర్స్ దొంగల నుంచి కాపాడుకోవచ్చని, తెలియజేయడం జరిగినది. ముఖ్యంగా పల్లె ప్రజలలో అవగాహన బాల్య వివాహాలు జరగడం జరుగుతున్నవి, కానీ బాల్యవివాహాలను పూర్తిగా నివారించాలని, దాని వలన కలిగే నష్టాలను మరియు చట్టాలను వివరించడం జరిగినది, అలాగే మనకు కర్ణాటక రాష్ట్రం దగ్గర ఉండడం వలన అటువైపు నుంచి ఎవరైనా మద్యం ఆంధ్ర వైపు తరలించినట్లయితే వారికి కఠిన చర్యలు ఉంటాయని తెలియజేయడం జరిగినది, ఈ కార్యక్రమం నందు ట్రైనింగ్ డిఎస్పి ఉదయ పావనితోపాటు అమడగూరు స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



# యథేచ్ఛగా పశువుల స్మగ్లింగ్

– గోరంట్ల నుండి ఇతర రాష్ట్రాల కబేళాకు తరలుతున్న వేలాది పశువులు తరలింపు

– పాపం..మూగజీవాలు...బక్రీద్‌కు బలి

– విషయం తెలిసినా....పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు




**గోరంట్ల జూన్ 5 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలో గత మూడు వారాల నుండి ప్రతి గురువారం మార్కెట్ యార్డ్ లో జరుగు పశువుల సంతలో మూగజీవులకు నరకమే. వాటిని అక్కడకు తీసుకొచ్చే విధానం కాని, తరలించే పద్ధతి కాని ఏదీ సక్రమంగా ఉండదు. పాడి దృష్టి తో కన్నా మాంసం దృష్టితో వాటిని చూస్తున్నారు. బతికుండగానే నరకం చూపిస్తున్నారు. ఈ సంతకు రైతుల కంటే వ్యాపారులే అధికంగా వస్తారని పేరుంది. వారు పశువులను కొనుగోలు చేశాక వస్తువుల మాదిరి లారీల్లో కుక్కి తరలిస్తున్నారు. ఆ సమయంలో వాటిని జంతు ప్రేమికులు చూస్తే హృదయం ద్రవించిపోతుంది. ఉమ్మడి అనంత పురం జిల్లాలో గోరంట్ల గోరంట్ల పశువుల సంత ఎంత ప్రాముఖ్యత ఉంది. ఎక్కువగా కబేళాలకు తరలించే పశువులు వస్తాయి. వీటి మాంసానికి కర్ణాటక తమిళనాడు కేరళ రాష్ట్రాలలో డిమాండ్ ఉండడంతో ఇక్కడ ఒక పశువును దాదాపు 30 వేల రూపాయల నుండి మూడు లక్షల రూపాయల వరకు విలువ చేసే స్థానిక లోకల్ ప్రాంతంలో ఉండే పశువులు కాకుండా ప్యాపిలి ప్రాంతాల్లో ఉండే ఒంగోలు ఎద్దులను సైతంకొనుగోలు చేస్తున్నారు. వారు విక్రయించే ధర ఊహాతీతం. ప్రతి వారం గోరంట్ల సంతలో కోట్లకు పైగా వ్యాపారం జరుగుతోంది. ఇక్కడ నుంచి అక్రమంగా పశువులను తరలిస్తున్న విషయం



సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోరన్న ఆరోపణ ఉంది. రవాణాశాఖ అయితే జాడా కనిపించదు. వైద్యపరీక్షలుచేసి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సిన పశువైద్యశాఖ అస్సలు కానరాదు. ఈసంత అక్రమంగా పట్టపగలు మూగజీవాలను అత్యంత పాశవికంగా తరలుతున్నా జిల్లా యంత్రాంగానికి పట్టకపోవడం గమనార్హం. సంత నుండి వేరే రాష్ట్రాలకు తరలించే పశువులను తరలించే వాహనాల వారి వద్ద నుండి వసూళ్ల పర్వం కూడా బాగానే జరుగుతూ ఉన్నది.

యథేచ్ఛగా పశువుల స్మగ్లింగ్.... గోరంట్ల నుండి ఇతర రాష్ట్రాల కబేళాకు తరలుతున్న మూగజీవాలు... బక్రీద్ సందర్భంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో పాడి పశువులు కబేళాలకు తరలిపోతున్నాయి. పొరుగున ఉన్న కర్ణాటక కేరళ తమిళనాడు నుంచి పశువుల వ్యాపారులు స్థానిక దళారులతో కలిసి వాహనాల్లో రాత్రి వేళ పశువులను యథేచ్ఛగా తరలించుకుపోతున్నారు. ఈ సంతకు దాదాపు గోరంట్లకు 200 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతాల నుండి కూడా పెద్ద ఎత్తున ఆవులు, దూడలు, వ్యవసాయానికి పనికొచ్చే ఎద్దులను కబేలాలకు ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇందులో ఆవులు, లేగదూడలకొనుగోళ్లు అధికంగా జరుగుతున్నాయి. వ్యవసాయానికి పనికొచ్చే ఎద్దులను కూడా దళారులు రూ 40.....50 వేల నుండి ఒకటిన్నర లక్ష చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. పశువుల సంతల్లో స్మగ్లర్లు నేరుగా కొనుగోలు చేయకుండా బ్రోకర్ల ద్వారా కొనుగోలు చేస్తారు. వ్యవసాయం, పాడిఅవసరాల కోసం కొనుగోలు చేస్తున్నట్లు రైతులను నమ్మించి కొనుగోలు జరుపుతున్నట్లు పలుసందర్భాల్లో విచారణలో తేలింది. అధికారులు నిఘా లేనందుకు ఇలా జరుగుతుందని ప్రజలు ఆపోతున్నారు. యథా ప్రకారం కబేళాలకు తరలిస్తున్నారు. ఆవు జాతి పశువులన్నింటి వధపై కఠినమైన ఆంక్షలున్నా స్మగ్లింగ్ దందా కొనసాగడానికి సంబంధిత అధికారుల లోపం ఉందని ప్రజలు ఆపుతున్నారు అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో స్మగ్లర్లు పశువుల రవాణాకు ఆటంకం ఏర్పడకుండా ఎస్కార్ట్‌గా కొంతమందిని ఏర్పాటు



చేసుకుని గమ్యస్థానం వరకు వరకు దారి పొడవున పశువుల రవాణాను అడ్డుకునే అధికారులు, పోలీసులకు మామూళ్లు ముట్టజెప్పి కబేళాలకు చేరవేస్తున్నారు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా గోవధ నిషేధ చట్టాన్ని తెచ్చారు. ఆచరణలో ఈ చట్టాన్ని కొన్ని రాష్ట్రాలు కఠినంగా అమలు చేస్తుండగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సరిగ్గా అమలు చేయక పోవడం వల్లే పశువుల అక్రమరవాణాపెరుగుతున్నట్లు ఆరోపణలు వసున్నాయి.కాగా,దూడలు, ఎద్దులను స్మగ్లర్లు వ్యాన్‌లు, లారీలలోపరిమితికిమించి కుక్కి తీసుకెళ్తుండడంతో ఊపిరాడక చాలా పశువులు మార్గ మధ్యంలోనే మృతి చెందుతున్నాయి. బక్రీద్ పర్వదిన సందర్భంగా ఈ గురువారం ఇంకా అధిక సంఖ్యలో యాపిల్ ప్రాంతాల నుండి రెండు లక్షల నుండి 5 లక్షల వరకు ఈ గురువారం మంచి మంచి కండలు ఉన్న పశువులను కొనుగోలు చేశారు. ఇవన్నీ బక్రీదుకు బలైపోతున్నట్లు మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



## మెగా డీఎస్సీ నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

జిల్లాలో 7 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 05 మనంన్యూస్** : ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహించే మెగా డీఎస్సీ - 2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పా ట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మెగా డీఎస్సీ - 2025 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా డీఎస్సీ - 2025, టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్ట్ ను జూన్ 6వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ కోసం అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏడు కేంద్రాలలో మెగా డీఎస్సీ - 2025 నిర్వహించడం జరుగుతుండగా, అనంతపురం నగరంలో ఐదు కేంద్రాలు, గుత్తి, తాడిపత్రి పట్టణాల్లో ఒక్కో కేంద్రం చొప్పున పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ - 2025 నిర్వహణ కోసం డిఆర్‌ఓని ఇంచార్జ్ అధికారిగా నియమించడం జరిగిందని, జిల్లాలోని 7 పరీక్ష కేంద్రాలకు ఏడుమంది డిప్యూటీ కలెక్టర్లను ఇంచార్జ్ అధికారులుగా నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ కలెక్టర్లు ప్రతిరోజు పరీక్ష కేంద్రాలకు వెళ్లి తనిఖీలు చేయాలని, తాను కూడా యాదృచ్ఛికంగా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తానన్నారు. జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సైన్ బోర్డ్స్ ఉండాలన్నారు. పరీక్షల కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల వివరాలు :1. ఒకరాయసముద్రం మండలంలోని శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రోటరీపురం, 2. అనంతపురం నగరంలోని అనంతలక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఇటుకలపల్లి, ఎస్కేయూ3. రాప్తాడు మండలంలోని శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హంపాపురం, ఎన్.హెచ్7, అనంత పివిసి పైప్స్ వద్ద 4. అనంతపురం నగరంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ద చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా, ప్లాట్ నెంబర్ 50, 51, 8వ క్లాస్, చిన్మయ నగర్, ప్రసన్నాయన పల్లి, ఎల్‌ఆర్జి స్కూల్ వద్ద, 5. గుత్తి పట్టణంలోని గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్.హెచ్44, పెద్దవడుగూరు మండలం గుత్తి అనంతపురం విలేజ్, 6. తాడిపత్రి నగరంలోని శ్రీ సి.వి.రామన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, భారత్ పెట్రోల్ బంక్ వద్ద, అనంతపురం రోడ్డు, 7.అనంతపురంనగరంలోని పివివికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రుద్రంపేట, సనప రోడ్‌ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, డిఎస్పీ వెంకటేశులు, డిఈఓ ప్రసాద్ బాబు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిఎంహెచ్ఓ కార్యాలయం ఏఓ గిరిజ మనోహర్ రావు, ఏపీఎస్ఆర్టీసీ సూపరింటెండెంట్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఆశ్వత్త నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం



**హిందూపురం జూన్ 05 (మనం న్యూస్)** : ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ యార్డ్ హిందూపురంలో ఉండడం అటువంటి వ్యవసాయ మార్కెట్‌కు చైర్మన్‌గా మణేసముద్రం అశ్వత్త నారాయణరెడ్డి గురువారం ప్రమాణ స్వీకారోత్సవం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు టీడిపి హిందూపురం కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పి ఏ లు వీరయ్య, బాలాజీ, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, అంజప్ప, నాగరాజు, బేవినహల్లి ఆనంద్ కుమార్, దేమకేతేపల్లి అంజనప్ప, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ, మాజీ సర్పంచ్ చెన్నమ్మ, శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూఎమ్మెల్యేనందమూరిబాలకృష్ణ చొరవతో హిందూపురం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి దిశలో పయనిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత నారాయణరెడ్డి నిరంతర కృషితో రైతులకు మెరుగైనసేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ చంద్రమౌళి నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్ లందరికీ దుశ్శాలువాలు కప్పి పూల హారాలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సభ్యుల చేత బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. నూతన సభ్యులకు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లుగా వెంకటలక్ష్మి మాళక్క, రాధ ,శాంతలక్ష్మి, నరసింహులు తది తర డైరెక్టర్లు , కూటమి నాయకులు,కార్యకర్తలు , రైతులు, మండి మర్చంట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలి

జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం జూన్ 05 మనంన్యూస్ ప్రతినిధి** : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో " ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఆమె మొక్కలు నాటారు.అనంతరం జిల్లా ప్రజా పరిషత్ అధికారులతో హరిత అనంత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బోయ గిరిజమ్మ మాట్లాడుతూ గత కరోనా కష్ట సమయంలో ప్రాణాలు కాపాడు కోవడానికి ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు.. ఇలాంటి పరిస్థితులను అధిగమించి, భవిష్యత్తులో భాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటితే, ప్రకృతిని కాపాడటమే కాకుండా మన ప్రాణాలను కాపాడుకున్న వారవుతామనితెలియజేసారు.కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (ఎఫ్.ఎ.సి) వెంకటసుబ్బయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# చెట్లతోనే మానవళి మనుగడ

■ హరితాంధ్ర ప్రదేశ్ కోసం కోటి మొక్కలు నాటుతున్నాం ■ ఏపీలో 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

■ నాటిన మొక్కల పరిరక్షణ బాధ్యత అందరిదీ... ■ చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు.. రాష్ట్ర మంత్రి సవిత హెచ్చరిక



**అనంతపురం జూన్ 05 మనం న్యూస్ ప్రతినిధి :**

చెట్లతోనే మానవళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని రాష్ట్ర బీసీ, ఈ.డబ్ల్యూ.ఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే ఎస్.సవిత పేర్కొన్నారు.. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం, వన మహోత్సవం సందర్భంగా గురువారం పోరంకిలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్బంగా మంత్రి సవిత మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆమె పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమన్నారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్ర ప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని తమ కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పచ్చదనం 30.5 శాతం ఉందన్నారు. ప్రతి ఏటా రాష్ట్రంలో పచ్చదనం 1.50 శాతం పెంచేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారన్నారు. 2033 నాటికి 37 శాతం, 2047 నాటికి 50 శాతానికి పచ్చదనం పెంచేలా లక్ష్యంగా నిర్ణయించారన్నారు. నాటే ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయన్నారు. అదే సమయంలో పచ్చదనం పెంపుదలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. చెట్లు తొలగిస్తే కఠిన చర్యలు : రోడ్డుకిరువైపులా, కాలువ గట్లపై ఉన్న చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుదలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. పర్యావరణానికి నష్టం కలిగేలా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. చెట్ల పెంపకం బాధ్యత అందరిదన్నారు. ప్రతి ఇంటి ముందు, శుభ కార్యానికీ మొక్కలు నాటేలా అందరూ ముందుకు రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

చెట్లు తొలగించిన జగన్ : మనిషికి ప్రాణా వాయువు అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడే చెట్ల పెంపకం కోసం సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధిక ప్రాధాన్య మిస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. 2014–19 సమయంలోనూ సీఎం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. ప్యాలెస్ దాటి పర్యటనకు వచ్చినప్పుడు గాల్లో తిరిగిన జగన్... రోడ్డుపై ఉండే చెట్లు తొలగించారని మంత్రి సవిత మండిపడ్డారు.



## కరోనా పట్ల అప్రమత్తంగా ఉండండి..అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

■ తొలి కేసు నమోదు కావడంతో అంతటా అప్రమత్తం ■ వైద్య, మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే

**అనంతపురం జూన్ 05 మనంన్యూస్ ప్రతినిధి:**

కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రజలకు సూచించారు. నగరంలోని పాతూరులో తొలికేసు నమోదు కావడంతో గురువారం ఆయన వైద్య, మునిసిపల్ అధికారులతో మాట్లాడారు. ముఖ్యంగా కరోనాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కరోనా పై ఎటువంటి ఆందోళన అవసరం లేదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తొలి కేసు నమోదైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామిలతో ఫోన్ లో మాట్లాడారు. నగరంలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణ ఆగుపడరాదన్నారు. డ్రైన్లు శుభ్రంగా ఉండాలన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శానిటరీ సిబ్బంది కాలనీల్లో పర్యటించాలన్నారు. కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. అలాగే డీఎంహెచ్ఓ, సూపరింటెండెంట్ లు కరోనా పై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా బాధితురాలి కాంటాక్టులను గుర్తించి.. తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ముందుగా ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కరోనావార్డులు,అందులోఅన్నిసౌకర్యాలు, మందులుసిద్ధంగాఉంచాలన్నారు.ఎవైనాఅవసరం అయితే వెంటనే ఇండెంట్ పెట్టాలన్నారు. తాను కూడా వైద్యఆరోగ్యశాఖఉన్నతాధికారులు, మంత్రితో మాట్లాడుతానన్నారు.ప్రజలుకరోనావిషయంలో ఆందోళనచెందవద్దనిఅయితేతగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.



# ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టే చర్యలు

■ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దాం ■ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

■ వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ఎవరు బొకేలను ఇవ్వరాదు ■ బొకేలకు బదులుగా పూలు, మొక్కలను అందించాలి

**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 05 మనం న్యూస్ :** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టే చర్యలు మొదలవుతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పట్టణ ప్రాంతంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించే చర్యలు మొదలవుతాయన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎవరూ బొకేలను ఇవ్వరాదని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని ప్రజలు కూడా గమనించాల న్నారు. ఎవరూ కూడా ప్లాస్టిక్ బొకేలను ఇవ్వరాదని పూలు, మొక్కలను అందించాలని, అధికారులు, ప్రజలు అందరూ కూడా దీనిని పాటించాలని కోరారు. ప్రభుత్వ సమావేశాల్లో అధికారులంతా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ లను వాడుతున్నారని, అలా కాకుండా ఎవరికి వారే స్టీల్ బాటిల్స్ లో నీరు తెచ్చుకోవాలన్నారు. అన్ని రకాల ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారిగా నిర్మూలించడాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ ఉపయోగించని జీవన విధానాన్ని అధికారులు, ప్రజలు అలవర్చుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన దేగల కృష్ణమూర్తి



**సింగనమల జూన్ 5 మనం న్యూస్ :** సింగనమల ఈనాడు పత్రిక రిపోర్టర్ వద్దే నాగరాజు నూతన గృహప్రవేశానికి హాజరైన అనంతపురం తెలు గుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి మరియు కొయ్యగూర పెద్దన్న

## పర్యావరణాన్ని కాపాడుకుందాం...

### మానవాళి మనుగడకు పచ్చని చెట్లు సోపానం... ఎంపీడీవో



**సోమందేపల్లి టౌన్ జూన్ 5 మనం న్యూస్ :** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలం లోని చల్లాపల్లి గ్రామ సరిహద్దు ప్రాంతమైన నాగులూ రు రోడ్డు నందుగల ఫారం పాన్స్ నందు చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట లక్ష్మమ మాట్లాడుతూ బావి తరాల మానుగడకు పచ్చని చెట్లు సోపానమని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారా మానవాళి మనగడకు సాధ్య మన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి నాయకులకు హార్టికల్చర్ అగ్రికల్చర్ ఫిషరీస్ అధికారులకు సీడ్ ఏపీ సొసైటీ వారిచేనిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పనలో భాగంగా వివిధ రకాల కోర్సులందుశిక్షణ కొరకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండలకన్వీనర్‌నడింపల్లివెంకటేష్,మాజీజడ్పిటిసి వెంకట రమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, సిద్ధ లింగప్ప, చల్లపల్లిరామకృష్ణ,సంజీవరెడ్డి,కిష్టప్ప,సూరిమండల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికో చెట్టు పచ్చ ధనానికి తొలి మెట్టు




**హిందూపురం జూన్ 05 (మనం న్యూస్) :** అంతర్ జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం సూర్యఫౌండేషన్ ఆధ్వర్యంలో తూముకుంట గ్రామంలో అరవై (60) మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్ అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లలిత,గ్రామ సర్పంచ్ రత్నమ్మ , సూర్య రోషని లిమిటెడ్. హెచ్ ఆర్ హెడ్ శ్రీ గ్యాన్ ప్రకాష్ , ప్లాంటేషన్ సూపెర్వైసర్ తిప్పే స్వామి ,మండల ఎగ్జికటివ్ ఆఫీసర్ వెంకటేష్,గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవరయప్ప ,సూర్య ఫౌండేషన్ ఇంచార్జి వేణు గోపాల్ ,సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం...

**గోరంట్ల జూన్ 5 మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలోనిస్థానిక శ్రీ కృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల ఎస్వీపీఎం డిగ్రీ కళాశాలల్లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాలల ప్రిన్సిపల్స్ భక్తవత్సలం విజయలక్ష్మి మరియు ఎన్ఎస్ఎస్‌పిఒలు ఆజాద్, బాల మోహన్ ల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చే కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ భక్తవత్సలం మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, చెట్టు లేనిదే మానవుని మనుగడ సాధ్యం కాదని,కనుక విరివిగా చెట్లను నాటడమే కాక వాటిని సంరక్షణ చేయాలని, అలాగే ఉన్న చెట్లను నరకకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు అరవింద్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




# చెట్లను కాపాడుకోకపోతే.. స్వచ్ఛమైన గాలిని కూడా కొనే పరిస్థితి వస్తుంది

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పరిటాల శ్రీరామ్
- ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలు నాటిన శ్రీరామ్
- ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు జాగ్రత్తగా పని చేయాలని సూచన
- మీ వలన ప్రభుత్వానికి ఇబ్బంది రాకూడదన్న శ్రీరామ్



**ధర్మవరం జూన్ 05 మనం న్యూస్ :** మొక్కలు విరివిగా నాటి...వాటిని మనం కాపాడు కోకపోతే.. రేపు స్వచ్ఛమైన గాలిని కూడా డబ్బు పెట్టి కొనే పరిస్థితి వస్తుందని ధర్మవరం నియోజ కవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. గురువారం ధర్మవరం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీఓ, ఇతర అధికా రులు,సిబ్బంది, టీడీపీ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటి.. నీరు పోశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కరోనా సమయంలో ఆక్సిజన్ ఎంత కొరత ఏర్పడిందో మనందరికీ తెలుసన్నారు. మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే.. ఎక్కడ చిన్న స్థలం ఉన్నా అక్కడ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల న్నారు. అదేసమయంలో మాన వాళికి ప్రమా దకంగా మారిన ప్లాస్టిక్ ను కూడా పూర్తిగా నిషేధించాల న్నారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నా యని.. ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరంధర్మవరం మం డలంలోనిఫీల్డ్ అసిస్టె ంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో శ్రీరామ్ సమావేశమ య్యారు. ఇటీవల జరిగిన పనులు.. కొన్ని ఫిర్యాదులపై చర్చించారు. ఉపాధి హామీ ద్వారా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంద న్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలకు పని కల్పించాలన్నా ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర చాలా కీలకంగా ఉం టుందన్నారు. సమ న్వయంతో గ్రామీణ ప్రాం తాల్లో పనులు చేస్తే.. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. లేదంటే ఆ ఆరోపణలు ప్రభుత్వం మీదపడుతాయన్నారు.ఎక్కడ ఎలాంటి అక్ర మాలు జరిగినాతెలుగుదేశంకూటమి ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు.



## ప్రకృతి పరిరక్షణకు పీవీకేకే విద్యార్థుల అనూహ్య ఆహ్వానం

**అనంతపురం సిటీ ప్రతినిధి జూన్ 5 మనంన్యూస్:** వరల్డ్ ఎన్విరాన్మెంటల్ డే సందర్భంగా పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురంలో ఎన్ ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కళాశాల పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

సీసీకేడెట్లుఒక ప్రత్యేకమైన పర్యావరణ కార్యక్ర మాన్నినిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, వారు రోడ్డు పక్కన ప్రయాణిస్తున్న ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. "ఇంటింటా ఒక మొక్క – ప్రకృతి పరిరక్షణకు ఒక అడుగు" అనే నినాదంతో ప్రజలలో పచ్చదనంపై అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ చొరవను చేపట్టా రు.ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఈ మొక్కలను స్వీకరించి, వాటిని తమ ఇళ్ల వద్ద నాటేలా హామీ ఇచ్చారు. ఈ పర్యావరణ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించబడింది స్థానిక ప్రజలలో పచ్చదనం పట్ల ఓ కొత్త స్ఫూర్తిని నింపింది.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ , కోశాధికారి శ్రీమతి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, డీన్ డా. సంతోష్ రెడ్డి, ఏవో డా. మనోహర్ రెడ్డి తదితరులు ఎన్ సీ సీ కేర్ టేకర్ ఆఫీసర్ అమృత విద్యార్థులను అభినందనలతో



ప్రోత్సహించిఈరకమైన కార్యక్రమాలు సమాజానికి మేలుచేయడమే కాక, విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని వారు తెలిపారు.

# 13న అనంతపురం నగరంలో మెగా జాబ్ మేళా

- 50కి పైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు
- నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడమే లక్ష్యం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం సిటీ ప్రతినిధి జూన్ 5 మనంన్యూస్ :** అనంతపురం నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 13న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన ద్వారా ఆయన వివరాలు వెల్లడించారు. 13వ తేదీ ఆర్ట్స్ కళాశాల వేదికగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్, సీడాప్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్ మేళాలో మొత్తం 50కిపైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు జాబ్ మేళా ఉంటుందన్నారు. పది, ఇం టర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన వారి కోసం ఈ జాబ్ మేళా ఉంటుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, హైదరాబాద్, బెంగళూరుతో పాటు పలు ప్రాంతాల్లో ఉన్న కంపెనీలు ఈ జాబ్ మేళాలోపాల్గొంటాయన్నారు.దీనిని నిరుద్యోగ యు వత సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి యువకులు https://naipunyam.ap.gov.in/user-registration ద్వారారిజిస్ట్రేషన్‌కుముందుగానమోదు చేసుకోవా ల్సిఉంటుంది. ఇందులో మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకుహాజరుకావాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు9190100399 01,9183413 660 22,919490682810నెంబర్లకుకాల్ చేయవ చ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## పచ్చదనం పరిరక్షణలో భాగస్వామ్యమవ్వండి

### – నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పిలుపు

**ధర్మవరం జూన్ 05 మనంన్యూస్:** పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పిలుపుమేరకు గురువారం ధర్మవరం పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబులు పాల్గొన్నారు. వారు పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లా డుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఓ మొక్క అనే కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించబడు తోందన్నారు.. దీనిలో భాగంగా ఈ నెల 5 నుంచి ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల పేరుతో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, ఇది ప్రతి పౌరుడి బాధ్యత యని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవం తమైన జీవన వాతావరణం అందించాలంటే, ప్రతి ఇంటి వద్ద కనీసం ఒక్క మొక్కను నాటి, దానిని పెంచ డంద్వారా ధర్మవరం పట్టణాన్ని పచ్చదనంతో నింపాలనే సంకల్పంతో ముందడుగు వేసినట్టు ఆయన తెలిపారు. అదేవిధంగా మొక్కలు నాటే ఉద్యమం ద్వారా ప్రజల్లో పచ్చదనంపై అవగాహన



పెంచుతూ, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత గలసమాజాన్నినిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శాంసన్, కేశవ, వీరేష్, మున్సిపల్ మహిళా అధికారులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, ధర్మవరం పట్టణ బీజేపీ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బిజెపి మహిళా నాయకురాలు రాధమ్మ, మహాలక్ష్మి, మైనార్టీ నాయకులు నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకారానికి తరలిరండి...
# కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యండి

### నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ హుండాల హనుమంతరెడ్డి



**రాయదుర్గం జూన్ 5 మనంన్యూస్ :** ప్రమాణ స్వీకారానికి తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని రాయదుర్గం మార్కెట్ యార్డు నూతన చైర్మన్ హుండాల హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన ఓ ప్రకటనను విడుదల చేసారు ఈ నెల అనగా జూన్ 8 వ తేదీన (ఆదివారం) పట్టణంలోని మార్కెట్ యార్డు నందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,యువనేత విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో యువనేత, భవిష్యత్ నేత కాలవ భరత్ సహకారంతో నూతన మార్కెట్ యార్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని కణేకల్, బొమ్మనహాల్, డి. హీరెహాల్, గుమ్మగట్ట, రాయదుర్గం మండలాల లోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముఖ్యంగా రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# సత్యనారాయణ పేటలో వార్డు పర్యటన



**హిందూపురం టౌన్ జూన్ 5 మనంన్యూస్** : హిందూపురం పట్టణంలో సత్యనారాయణ పేట నందు వార్డు పర్యటనలో భాగంగా రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేసిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో వీధి వీధి తిరుగుతున్నాము చాలా చోట్ల కాలువల పైన అక్రమ కట్టడాల ఉండడం వలన కాలువలోని నీరు అక్కడిక్కడే నిలిచిపోయికాలువనీరు రోడ్లపైకి రావడం వలన ప్రజలందరూ అనారోగ్యానికి గురవుతున్నారని, అందువలన అక్రమ కట్టడాలను తొలగిస్తే కాలువలోని సిల్ట్ ను తొలగించడానికి వీలుగా ఉంటుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని తెలియజేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్ ఆయుబ్, రాఘవేంద్ర, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, టీడీపీ నాయకులు ఆరిఫ్, దుర్గా నవీన్, అన్వర్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఏ.ఈ. జనార్ధన్, శానిటరీ ఇన్స్ పెక్టర్‌లు శంకర్, నిజాముద్దీన్,బూత్‌కన్వీనర్లు,సచివాలయం సిబ్బందివార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ తోనే మానవ మనుగడ సాధ్యం

### మొక్కలే మనిషికి ప్రాణ వాయువు

**శెట్టూరు జూన్ 5 మనంన్యూస్ :** పర్యావరణ పరిరక్షణ తోనే మానవ మనుగడ సాధ్యం అని తహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి ఎంపీడీఓ జిలాన్ భాషా పేర్కొన్నారు.జూన్5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని స్థానిక తహశీల్దార్ కార్యాలయప్రాంగణంలో గురువారం ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో చెట్లను నాటారు.ఈసందర్బంగా సర్పంచ్ ఉరాలకుమార్ మాట్లాడుతూ 1972నుండి ప్రతీ సంవత్సరం జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్నిప్రభుత్వం ప్రతిఏటా ఒక వినూత్న పథకాన్ని ప్రారంభించింది. ఒక యూనిట్ ఒక మొక్క ఒక హరిత బాధ్యత అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న దూరదృష్టితోపర్యావరణ పరిరక్షణనుప్రభుత్వ ద్యేయంగా మలుచుకొంటూ రాష్ట్ర అభివృద్ధిహరిత దిశలో నడిపిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డీ రఘురాం రావ్ ఏపీఓ నీరజ టీడీపీకన్వీనర్ టీఆర్.తిప్పేస్వామి నాయకులు రామరాజు, నాగేష్ యాదవ్,ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీఓ సిబ్బంది పాల్గొన్నారు.



# అంగరంగ వైభంగా మీనుగ వేణు వివాహం

### నూతన వధూవరులను ఆశీర్వదించిన తెదేపా జిల్లా నాయకులు - ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్రనాయకులురామలింగారెడ్డి

**కూడేరు జూన్ 5 (మనం న్యూస్):** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి.నాగిరెడ్డిపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ యూత్ కార్యకర్త మీనుగా వేణు వివాహం వారి స్వగృహమునందు అంగరంగ వైభవముగా జరిగినది, వీరి వివాహమునకు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు భారీగా హాజరు కావడం జరిగినది, నూతన వధూవరులను ఆశీర్వదించడానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్య



దర్శి శ్రీధర్ చౌదరి, అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర నాయకులు రామలింగారెడ్డి వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెండ్లి రోజుశుభాకాంక్షలుతెలియజేశారు,ఈ కార్యక్రమం లో పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, ప్రధాన కార్యదర్శి శివయ్య, మండల నాయకులు అరవకూరు పుట్ట నరేష్, కడదరకుంట వెంకట నాయుడు, వడ్డే తిమ్మప్ప, నాగిరెడ్డిపల్లి నాగరాజు, ఈ పేరు డీలర్ శివ, దేవరాజ్, కలగళ్ల కిరణ్, మన్నెపాకనరసింహులు, నారాయణపురం లక్ష్మన్న, నాగిరెడ్డిపల్లి హరి,రాజశేఖర్ రవి తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించారు..

# ప్రాచీన ఆలయాల పునర్నిర్మాణానికి చరిత్రకారుని పిలుపు....

**గోరంట్ల జూన్ 5 మనం న్యూస్** : గోరంట్ల మండలం వానవోలు రహదారి సమీపంలోని మల్లెల రాతిగుట్టపై గల ప్రాచీన గుడులను పునర్నిర్మించడానికి పరిసర గ్రామాల ప్రజలు ముందుకు రావాలని చరిత్రకారుడు మైనా స్వామి పిలుపునిచ్చారు. గోరంట్ల, మల్లెల, వానవోలు, గుంటిపల్లి తదితర గ్రామాలకు చెందిన కొందరితో కలిసి చరిత్రకారుడు మల్లెల రాతిగుట్టపై గల రెండు ప్రాచీన ఆలయాలను గురువారం సందర్శించారు. ధన దురాశపరులు నిధుల అన్వేషణ పేరుతో గర్భగుడి మరియు మహా మండపంలలో సుమారు 6 నుంచి 8 అడుగుల గుంతలు తవ్వి ఉండడాన్ని సందర్శకులు చూసి ఆవేదన చెందారు. ఇటువంటి ప్రాచీన ఆలయాల్లో గుప్త నిధులు ఉండే అవకాశమే లేదని మైనాస్వామి చెప్పారు. రెండు గర్భగుడులు మూల విగ్రహాలు లేక వెలవెలబోతున్నాయి. విజయనగర ఆలయ నిర్మాణ శైలికి చెందిన రెండు ఆలయాలు చక్కగా ఉన్నప్పటికీ గోడలు పగలగొట్టి,గుంతలు తవ్వి దుండగులు ధ్వంసం చేశారు. రాతిగుట్ట తూర్పు వైపున ఉన్న రెండవ వెంకటపతి దేవరాయల సామాన్య శకం 1638 నాటి శాసనం ఆలయాల చరిత్రను, భూముల దానాలను, ఆలయ నిర్వహణ వంటి విషయాలను తెలుపుతున్నట్టు చరిత్రకారుడు వివరించారు.మల్లెల పరిసరాల గ్రామాల ప్రజలు ముందుకు



వస్తే ఆలయాల పునర్నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణకు తాను కృషి చేస్తానని మైనా స్వామి పేర్కొన్నారు. ప్రజలు సహకరిస్తే దేవాలయాల సమీపంలో తాను ఒక యోగ ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని ఎస్వీవీఎం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భక్తవత్సలం తెలిపారు.గుంటిపల్లి వెంకట శివారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వానవోలు బాలకృష్ణ, గోరంట్ల మస్తాన్ తదితరులు దేవాలయాలను సందర్శించిన వారిలో ఉన్నారు.

# టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం



**చెన్నేకొత్తపల్లి జూన్ 5 మనం న్యూస్ :** మండల కేంద్రము చింతమనము నందు ఉన్న టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు, టింబక్టు కలెక్టివ్ సిబ్బంది ఏర్పాటుచేసిన నాటి విత్తనాల స్టాలు, కల్పవల్లి అటవీ విత్తనాల స్టాల్, చిగురు ( పిల్లలు) పర్యావరణ నమూనా స్టాల్, సేంద్రియ, ఎరువులు కషాయాలు, రాయలసీమ వాటర్ షెడ్, జీవనోపాదుల ఉత్పత్తులు, మరియు చిరుధాన్యాల స్టాలులను టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు బబ్లు గంగూలీ, మేరీ వటమట్టం పరిశీలించి జన చైతన్య సభ్యులతో ప్రారంభించారు. వ్యవస్థాపకులు బబ్లు గంగూలీ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వారా విత్తనాలను నాటి కూరగాయలను పండిం చడం పై అవగాహన కల్పించారు. అలాగే తేనెటీ గల ఆవశ్యకతను వివరిస్తూ ప్రపంచ స్థాయిలో అంతర్జాతీయ తేనెటీగల దినోత్సవం నిర్వహిస్తున్నారు 20 18 వ సంవత్సరం మే 20వ తేదీన తేనెటీగల దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది. తేనెటీగలు అడవిలో 90% పువ్వులతో తినను ఉత్పత్తి చేస్తే 35% వ్యవసాయ దిగుబడులకు ఉపయోగపడుతుందని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా చెక్కల భజన,కోలాటం మొదలగు కార్యక్రమాలు



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్లు పేరూరు శ్రీకాంత్, గొంది మహేష్, రమేష్ కుమార్, కల్పవల్లి సీఈవో చిరంజీవి, జన చైతన్య సమైక్య సభ్యులు, టింబక్టు కలెక్టివ్ సిబ్బంది, మహిళలు, సేంద్రియ వ్యవసాయం రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అంతరాయం లేకుండా విద్యుత్తును అందిస్తాం.. విద్యుత్ సిజిఎం వరకుమార్



**ధర్మవరం జూన్ 05 మనంన్యూస్ :** ధర్మవరం డివిజన్లో ఇక నుంచి అంతరాయం లేకుండా సక్రమమైన విద్యుత్తును అందిస్తామని విద్యుత్ సిజిఎం వరకుమార్ తెలిపారు. ధర్మవరం డివిజన్ నుండి అనేక ఫిర్యాదు రావడంతో విద్యుత్తు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ నిమిత్తం గురువారం ఆయన ధర్మవరం విచ్చేశారు. సబ్ డివిజన్లోని విద్యుత్ సబ్ స్టేషన్ లను, వివిధ విద్యుత్ కార్యాలయాలను ఆయన తనిఖీ చేసారు.తదుపరి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ధర్మవరం డివిజన్లో గాలి వానకు విద్యుత్తును ఆపడం జరుగుతోందని, అలాకాకుండా వాటి నివారణకు చేపట్టాల్సిన అంశాలపై అధికారులకు, సిబ్బందికి తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రమా దకరంగా ఉన్న విద్యుత్తు పరికరాలు, ట్రాన్స్ఫారం లను పది రోజులలో సరిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పాత ట్రాన్స్ఫార్మర్లను మరమ్మత్తులు చేయించుట, కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయుట, ఎక్కడా కూడా ఎటువంటి ఫిర్యాదులు వినియోగదారుల నుంచి రాకూడదన్నారు. పిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రమాదకరమైన పోల్స్, ట్రాన్స్ఫర్స్ వాటి పై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించడం జరిగిందన్నారు. విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఫిర్యాదును బట్టి సమస్యను తప్పకుండా పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.